కలం నిఘా
WWW.KALAMNIGHA.COM
తెలుగు దినపత్రిక
హైదరాబాద్ బుధవారం 4 డిసెంబర్ 2024
సంపుటి: 14, సంచిక: 245, పేజీలు 8, వెల: 4.00
Published from : Hyderabad, Karimnagar, Nizamabad, Warangal, Vijayawada, Tirupati, Kurnool, Visakhapatnam

## ప్రశ్నించే వారిపై వేధింపుల కేసులు

### ప్రజా కోర్టులో రేవంత్‌కు శిక్ష తప్పదు: హరీశ్‌రావు



హైదరాబాద్ డిసెంబర్ 3 (నిఘా న్యూస్): సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా మండిపడ్డారు. మిస్టర్ రేవంత్ రెడ్డి అడుగడుగునా నువ్వు చేస్తున్న అన్యాయాలను నిలదీస్తున్నందుకు, నీ నిజ స్వరూపాన్ని బట్టబయలు చేస్తున్నందుకు, ప్రజల పక్షాన నీ మీద ప్రశ్నలు సంధిస్తున్నందుకు భరించలేక, సహించలేక నామీద అక్రమ కేసులెన్నో బనాయిస్తున్నావని మండిపడ్డారు. నీకు చేతన్కొంది ఒక్కటే, తప్పు చేసి దబాయించడం, తప్పుడు కేసులు ..మిగతా 2లో

## హైడ్రాకు 50 కోట్ల నిధులు విడుదల



హైదరాబాద్ డిసెంబర్ 3 (నిఘా న్యూస్): హైదరాబాద్ నగరంలోని చెరువులు, కుంటలు, పార్కుల సంరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రా కు తెలంగాణ ప్రభుత్వం భారీ నిధులు కేటాయించింది. మంగళవారం. హైడ్రా కార్యాలయ నిర్వహణకు వాహనాల కొనుగోలుకు ..మిగతా 2లో

# మంత్రులు ఎమ్మెల్యేలు అభివృద్ధి నివేదికలను సమర్పించండి

### కాకినాడ పోర్టు, గౌతమ్ అదానీ వ్యవహారంపై చర్చ

- సమీకృత పర్యాటకం, స్పోర్ట్స్ పాలసీ చట్టాల సవరణ
- ఐటి,గ్లోబల్ కాంపిటేటివ్ సెంటర్స్ పాలసీకి ఆమోదం
- ఏపీ టెక్స్‌టైల్ అపరల్ అండ్ గార్మెంట్స్ పాలసీ ఆమోదం
- ఏపీ మంత్రివర్గ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు



అమరావతి డిసెంబర్ 3(నిఘా న్యూస్): కాకినాడ పోర్టు, గౌతమ్ అదానీ వ్యవహారంపై కేబినేట్ భేటీలో మంత్రివర్గం కీలకంగా చర్చించింది. సీఎం చంద్రబాబు అధ్యక్షతన సమావేశమైన ఏపీ కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సమీకృత పర్యాటక పాలసీ 2024-29తో పాటు 2024 నుంచి 2029 స్పోర్ట్స్ పాలసీలో మార్పులకు ఏపీ కేబినెట్ ఆమోదం తెలిపింది. పీఎం ఆవాస్ యోజన గిరిజన గృహ పథకం అమలుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ మారిటైమ్ పాలసీకి, ఏపీ టెక్స్‌టైల్స్ గార్మెంట్ పాలసీకి కేబినెట్ ఆమోదం తెలిపింది. ఐటీ గ్లోబల్ కేపబిలిటీ సెంటర్స్ పాలసీ 4.0కు, పొట్టి శ్రీరాములు వర్ధంతిని పురస్కరించుకుని డిసెంబరు 15ను ఆత్మార్పణ సంస్మరణ దినంగా నిర్వహించడానికి ఆమోదం తెలిపారు. ఆయుర్వేద, హోమియోపతి ప్రాక్టీషనర్ రిజిస్ట్రేషన్ చట్ట సవరణకు సైతం చంద్రబాబు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఏపీ మంత్రివర్గ సమావేశంలో అదానీ పవర్ వ్యవహారంపై కీలకంగా చర్చ జరిగింది. వైసీపీ హయాంలో విద్యుత్ కొనుగోళ్లలో సెకీతో ఒప్పందంపై ఇటీవల ఆరోపణలు ..మిగతా 2లో

## హైదరాబాద్ అభివృద్ధికి....

# ప్రతిపాదనలతో రండి

### బీజేపీ, బీఆర్ఎస్ నేతలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆహ్వానం

- ఢిల్లీ నుంచి రూపాయి తేలేని కేంద్ర మంత్రి
- నిధులు తెస్తరా, గుజరాత్‌కు వలసపోతారా అంటూ కిషన్ రెడ్డిని నిలదీత!
- భట్టి నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేస్తాం
- మూసీ అభివృద్ధికి నిధులు తెస్తే మోడీ, కిషన్ రెడ్డిని సన్మానిస్తాం
- ఎవరెన్ని కుట్రలు పన్నినా అభివృద్ధి ఆగదు
- నిద్రలు చేయడం మాని నిధులు తీసుకురండి
- రైజింగ్ ఉత్సవాలలో సీఎం రేవంత్ రెడ్డి



న్యూయార్క్, టోక్యో నగరాలకు పోటీనిచ్చే సత్తా ఉన్న నగరంగా హైదరాబాద్‌ను తీర్చిదిద్దడమే లక్ష్యం

హైదరాబాద్ డిసెంబర్ 3 (నిఘా న్యూస్): హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. హైదరాబాద్ లోని ఎన్టీఆర్ మార్గ్ వద్ద గల హెచ్ఎండీఏ గ్రౌండ్స్ లో హైదరాబాద్ రైజింగ్ ఉత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడాది కావస్తున్న సందర్భంగా ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా రైజింగ్ ఉత్సవాలను నిర్వహించారు. ఈ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించేలా ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. సీఎం వెంట డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, పలువురు ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. అనంతరం నిర్వహించిన బహిరంగ సభలో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ హైదరాబాద్ గ్లోబల్ సిటీగా మార్చాలనేది తమ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. గత ప్రభుత్వం మాయమాటలు చెప్పి తెలంగాణ రాష్ట్ర ప్రజలను మోసం చేసిందన్నారు. హైదరాబాద్ నగర సుందరీకరణకు ప్రత్యేక నిధులు కేటాయించి, నగరానికి కావలసిన మౌలిక సదుపాయాలపై తాము ప్రత్యేక దృష్టి సారించామన్నారు. ప్రపంచం మొత్తం హైదరాబాద్ వైపు చూసేలా మూసీ సుందరీ కరణ పేరుతో నగరాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ఎవరెన్ని అడ్డంకులు సృష్టించినా అభివృద్ధి విషయంలో తాము వెనుకడుగు వేయబోమన్నారు. హైదరాబాద్ నగరం అంటేనే దేశంలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు గల నగరంగా పేరుగాంచిందన్నారు. ఈ నగరం ఎందరో యువకులకు ఉపాధినిస్తుందని, ఏపీ సీఎం చంద్రబాబుతో పాటు ఎందరో నాయకులు, ఐటీ కంపెనీలను హైదరాబాద్ కు తీసుకువచ్చి నగరం అభివృద్ధికి దోహద పడ్డారన్నారు. పిజెఆర్ వల్లే గోదావరి జలాలు నగరానికి ..మిగతా 2లో



## బ్రిటిష్ భావ జాలాన్ని వదిలేయాలి

### నేర నియంత్రణ చట్టాలతో బలమైన ముందడుగు

భారతీయులను లొంగదీసుకునేందుకు ఆనాటి చట్టాలు

చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రధాని మోడీ

చండీఘడ్ డిసెంబర్ 3 (నిఘా న్యూస్): రాజ్యాంగం కన్నకలలను సాకారం చేసేందుకు దేశంలో అమల్లోకి వచ్చిన సరికొత్త నేర నియంత్రణ చట్టాలు బలమైన ముందడుగుగా ప్రధాని నరేంద్ర మోదీ అభివర్ణించారు. బ్రిటిష్ వలస విధానం నుంచి మనం బయట పడాల్సి ఉందన్నారు. చండీగఢ్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. స్వాతంత్య్ర వచ్చిన 70 ఏళ్లలో దేశం ఎదుర్కొంటున్న పలు సమస్యలను జాగ్రత్తగా అధ్యయం చేసి వీటిని రూపొందించారన్నారు. ఈ సందర్భంగా సుప్రీం కోర్టు, హైకోర్టు న్యాయమూర్తులకు ధన్యవాదాలు తెలిపారు. ఆంగ్లేయులు వెళ్లిపోయాక వారి చట్టాల నుంచి విముక్తి లభిస్తుందని భావించారు. అసలు భారత్‌పై పట్టుబిగించేందుకు ఏం చేయడానికైనా సిద్ధపడి వారు ఆ చట్టాలను చేశారు. కానీ, స్వాతంత్య్ర వచ్చాక కూడా దురదృష్టవశాత్తు ఆ పాత చట్టాల చుట్టూ పాలకులు తిరిగారు. కానీ, ఇప్పుడు దేశం ఆ వలసపాలకుల మనస్తత్వం నుంచి బయటపడిరది' అని పేర్కొన్నారు. 'చండీగఢ్‌కు వస్తే నా మనుషుల మధ్యకు వచ్చినట్లు ..మిగతా 2లో

## కొత్త చట్టాలను జాతికి అంకితం చేసిన ప్రధాని

2

## మహా ముఖ్యమంత్రిగా ఫడ్నవిస్

2



ఏక్‌నాథ్ షిండేకు డిప్యూటీ సీఎంకు పదవి రేపు ప్రమాణ స్వీకారానికి భారీ ఏర్పాట్లు

## ఈనెల 5న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ



### రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్ల మంజూరు

ఒక్కో నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్ల కేటాయింపు

ఈనెల 6నుంచి గ్రామాల్లో అధికారులు పర్యటన

లబ్ధిదారులను గుర్తించనున్న అధికారులు

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ప్రకటన

హైదరాబాద్ డిసెంబర్ 3 (నిఘాన్యూస్): తెలంగాణ రాష్ట్రంలో డిసెంబర్ 5న ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా శ్రీకారం చుట్టబోతున్నట్లు రాష్ట్ర గృహ నిర్మాణ, రెవెన్యూ శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జూలూరుపాడు మండలంలో మంగళవారం (డిసెంబర్ 03) వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్?తో కలిసి ఆయన విస్తృత పర్యటన చేశారు. ఈ సందర్భంగా రూ.3 కోట్ల 62 లక్షల విలువైన పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు.అనంతరం జరిగిన సభలో మంత్రి మాట్లాడారు. రాష్ట్రంలో 4 లక్షల 50 వేల ఇళ్లను మంజూరు చేస్తున్నామని చెప్పారు. ప్రతి నియోజకవర్గానికి 3500 చొప్పున ఇళ్లను కేటాయిస్తున్నట్లు వెల్లడిరచారు. ఈ నెల 6వ తేదీ నుంచి గ్రామాల్లో అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి, లబ్ధిదారులను గుర్తించనున్నట్లు పేర్కొన్నారు. గతంలో అధికారంలో ..మిగతా 2లో



## తమిళనాడులో భారీ తుఫాను

### ముఖ్యమంత్రి స్టాలిన్‌తో ప్రధాని మోడీ చర్చలు

భారీ నష్టం పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో ప్రధాని ఆరా

రాష్ట్రానికి అన్ని విధాలా సాయం చేస్తామని హామీ

2

## బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం

### రియల్ రంగంలో హైదరాబాద్‌దే అగ్రస్థానం

భవనాల లే ఔట్ల అనుమతులు మరింత సరళం

మంత్రి శ్రీధర్ బాబు వెల్లడి



హైదరాబాద్,డిసెంబర్ 3 (నిఘా న్యూస్): భవనాలు, లే అవుట్ల అనుమతులకు 'బిల్డ్ నౌ' పేరుతో కొత్త ఆన్‌లైన్ విధానాన్ని తెలంగాణ ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చింది. 'బిల్డ్ నౌ' పేరుతో ఏర్పాటు చేసిన యాప్‌తో పాటు, విధానాన్ని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి డి. శ్రీధర్ బాబు మంగళవారం ప్రారంభించారు. సచివాలయంలో బిల్డ్ నౌ అనే యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. పట్టణాభివృద్ధిలో గతంలో లేని విధంగా అభివృద్ధి కార్యక్రమాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నామని ..మిగతా 2లో

## హరీశ్‌రావుపై కేసు నమోదు



హైదరాబాద్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్): మాజీ మంత్రి హరీశ్ రావుపై పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో మంగళవారం కేసు నమోద్కెంది. తన ఫోన్‌ను ట్యాపింగ్ చేశారని సిద్దిపేటకు చెందిన చక్రధర్ గౌడ్ జూబ్లీహిల్స్ ఏసీపీకి మంగళవారం ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో హరీశ్‌రావుపై పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు. మాజీ మంత్రి హరీశ్‌రావుతో పాటు టాస్క్‌ఫోర్స్‌లో పనిచేసిన రాధాకిషన్ రావుపై కూడా కేసు నమోద్కెంది. 120 (బీ), 386,409,506 , రెడ్ విత్ 34, ఐటీ యాక్ట్ సెక్షన్ల కింద పంజాగుట్ట పోలీసులు కేసు నమోదు చేశారు.

## బీఆర్ఎస్ గురుకుల బాటలో ఉద్రిక్తత

### ఏనుగుల రాకేష్‌రెడ్డి సహా 50 మంది అరెస్టు



వరంగల్ డిసెంబర్3(నిఘా న్యూస్): బీఆర్ఎస్ చేపట్టిన గురుకుల బాట కార్యక్రమం వరంగల్‌లో ఉద్రిక్తతకు దారి తీసింది. హాస్టళ్లలో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకునేందుకు బీఆర్ఎస్ నేత ఏనుగుల రాకేష్ రెడ్డి, ఆయన అనుచరులు దాదాపు 50 మంది హనుమకొండ జిల్లా పరిధి మడికొండలోని గురుకులానికి వెళ్లారు. హాస్టల్ లోపలికి వెళ్లేందుకు అనుమతి లేదంటూ స్థానిక పోలీసులు వారిని అడ్డుకున్నారు. దీంతో ..మిగతా 2లో

## బ్రిటిష్ భావ జాలాన్ని వదిలేయాలి

**మొదటి పేజీ తరువాయి...**



ఉంటుంది. ఈ నగరం శక్తి స్వరూపిణి చండీ అమ్మవారి పేరుతో ముడిపడిరది. ఆమె సత్యం, న్యాయాన్ని నిలబెట్టారు. ఇదే భావనతో భారత న్యాయసంహిత చట్టాలు ఉన్నాయి. వీటి పరిధిలోకి దేశం రావడం చాలా గొప్ప ఆరంభం. ప్రజల కోసం మన రాజ్యంగా ఏమి ఆదర్శాలను ఊహించుకున్నామో వాటిని పూర్తి చేయడానికి ఇవొక కీలక ప్రయత్నం. ఈ చట్టాలు ఎలా అమలు చేస్తారనేది లైవ్ డెమో చూశాను. ప్రజలు కూడా వీటిని చూడాలని కోరుతున్నానని అన్నారు. దేశంలోని సరికొత్త న్యాయ సంహిత చట్టాలు సమగ్రమైనవి. వీటిని తయారీ ప్రక్రియ కూడా చాలా విస్తృతంగా ఉంది. దీనిలో ఎంతో మంది నిపుణుల కష్టం దాగి ఉంది. హోమ్ మంత్రిత్వశాఖ 2020 జనవరిలో అభిప్రాయాలు కోరింది. సుప్రీంకోర్టు, హైకోర్టులు, న్యాయ విద్యాలయాలు, పౌర సంస్థలు, మేధావులు ఏళ్ల తరబడి చర్చించి, తమ అనుభవాలను రంగరించారు. గతంలో ఎదురైన సవాళ్లను విశ్లేషించారు. భవిష్యత్తుకు సరిపడా ప్రమాణాలను దానిలో చేర్చారు. ఇది మన న్యాయ యాత్రలో మైలురాయిగా మిగులుతుంది. ప్రధాని మోదీ, హోం మంత్రి అమిత్‌షా మంగళవారం ఉదయమే నగరంలోని పంజాబ్ ఇంజినీరింగ్ కళాశాలకు చేరుకొన్నారు. ఈ సందర్భంగా వారు ఆధారాలు ఎలా సేకరిస్తారో తెలియజేస్తూ పోలీసులు ఏర్పాటు చేసిన ప్రదర్శనను వీక్షించారు. పంజాబ్ సీనియర్ ఎస్పీ కన్వర్‌దీప్ కౌర్ ప్రధానికి కీలక విషయాలను వెల్లడించారు. కార్యక్రమంలో పంజాబ్ గవర్నర్ గులాబ్ ఛాంద్ కటారియా పాల్గొన్నారు.

## బిల్డ్ నౌ యాప్‌ను ప్రారంభించిన ప్రభుత్వం

**మొదటి పేజీ తరువాయి...**

ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు తెలిపారు. రాష్ట్రంలో దాదాపు 60 శాతం మంది జనాభా పట్టణ, నగర ప్రాంతాల్లో ఉంటున్నందున ఈ శాఖ ప్రాధాన్యతపై దృష్టి పెట్టి.. స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి పర్యవేక్షిస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలకు అనువైన వాతావరణం కల్పిస్తున్నాం. గత ప్రభుత్వం తీసుకొచ్చిన అభివృద్ధి విధానాలను కొనసాగిస్తున్నాం. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నాం. గతంలో ఎన్నడూ లేని విధంగా పథకాలు అమలు చేస్తున్నాం. స్థిరాస్తి రంగంలో ఇప్పటికీ హైదరాబాద్ ప్రథమ స్థానంలో ఉంది. హైదరాబాద్ ప్రజలే గృహ రుణాలు అధికంగా తీసుకుంటున్నారని మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం నూతన సమగ్ర భవనాలు, లేఅవుట్ల ఆమోదానికి సంబంధించిన వ్యవస్థ బిల్డ్ నౌ అన్నారు. ఇది అత్యాధునిక ప్రజాపాలన దిశగా ఒక విప్లవాత్మక అడుగు. భారతదేశంలోనే వేగవంతమైన డ్రాయింగ్ స్క్రూట్నీ వ్యవస్థ ఇది నిదర్శనమని అన్నారు. ఈ నూతన వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టబోతోంది. అనుమతులు, డ్రాయింగ్ స్క్రూట్నీ ప్రాసెసింగ్ సమయాన్ని వారాల నుంచి నిమిషాలకు తగ్గిస్తుంది. పనితీరులో ఇది ఒక బెంచ్ మార్క్ గా నిలుస్తుందని మంత్రి తెలిపారు. ఈ అత్యాధునిక వ్యవస్థ భవన నిబంధనలు , అనుమతులకు సంబంధించి ప్రజల అవసరాలను వేగంగా తీర్చడంతో పాటు విశ్వసనీయంగా , స్నేహపూర్వకంగా ఉంటుంది. ప్రజలు , నిర్మాణదారుల కోసం శక్తివంతమైన, అధునాతన వ్యవస్థగా అభివర్ణించారు. బహుళ అంతస్తుల భవనాలను కూడా 5 నిమిషాల్లో ప్రాసెస్ చేయగల వేగంతమైన స్క్రూట్నీ ఇంటిన్ ఇది. ప్రజలు పలు విభాగాలకు వెళ్లడం , వివిధ పోర్టల్స్ మారే అవసరం లేకుండా అనుమతి పక్రియ అంతా ఒకే చోట పూర్తి చేయగల ఏకీకృత సింగిల్ విండో ఇంటర్ ఫేస్ ఇదని మంత్రి వివరించారు. ప్రజలు తమ భవనాలను నిర్మాణానికి ముంది వాస్తవికంగా అగ్మెంటెడ్ రియాలిటీ 3డీ విజువలైజేషన్ ద్వారా చూడొచ్చు. భవన నిబంధనలపై తక్షణం, కచ్చితమైన మార్గదర్శకాలను ఆధారిత పవర్డ్ అసిస్టెంట్ అందిస్తుంది. ప్రతి దరఖాస్తును ధృవీకరించి ట్రాక్ చేసేందుకు నమ్మకాన్ని బ్లాక్ చైన్ టెక్నాలజీ అవకాశం కల్పిస్తుంది. డేటా ఆధారిత పాలనను చిత్తశుద్ధితో అమలు చేస్తుందన్నారు. ఏడాది పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా అభివృద్ధి నివేదికను ప్రజల ముందు పెడుతున్నామన్నారు. రికార్డు స్థాయిలో పట్టణాభివృద్ధి జరిగిందని, హైదరాబాద్ పర్ క్యాపిటల్ ఇన్‌కమ్19.3 చొప్పున పెరుగుతుందన్నారు.

## కొత్త చట్టాలను జాతికి అంకితం చేసిన ప్రధాని

**చండీఘడ్ డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** నూతనంగా తీసుకువచ్చిన మూడు నేర చట్టాలను ప్రధాని మోదీ జాతికి అంకితం చేశారు. మంగళవారం చండీఘడ్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన ఈ ప్రకటన చేశారు. భారతీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక సురక్ష సంహిత, భారతీయ సాక్ష్య అధినియమ్ చట్టాలను జూలై ఒకటో తేదీ నుంచి అమలు చేస్తున్న విషయం తెలిసిందే. బ్రిటీష్ కాలం నాటి ఇండియన్ పీనల్ కోడ్, కోడ్ ఆఫ్ క్రిమినల్ ప్రొసీజర్ అండ్ ద ఇండియన్ ఎవిడెన్స్ యాక్టు చట్టాలను ఇటీవల కేంద్ర సర్కారు రద్దు చేసింది. కొత్త మూడు న్యాయ చట్టాలను వంద శాతం అమలు చేసిన నగరంగా చండీఘడ్ నిలిచింది. ఈ నేపథ్యంలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ విలువలు, ప్రాముఖ్యతకు లోటు రాకుండా భారతీయ న్యాయ సంహిత రూపొందించినట్లు ప్రధాని తెలిపారు. రాజ్యాంగంలో పొందుపరిచిన ఆశయాల దిశగా అడుగులు వేసేందుకు కొత్త క్రిమినల్ చట్టాలను ఉపయోగపడుతాయన్నారు. కొత్త చట్టాలతో ప్రజలందరికీ న్యాయం జరుగుతుందన్నారు. గతంలో ఉన్న క్రిమినల్ చట్టాలు భారతీయుల్ని శిక్షించాలన్న ఉద్దేశంతో ఉన్నాయని, వాళ్లను బానిసలుగా చూసే విధంగా చట్టాలను ఉన్నట్లు చెప్పారు. బానిసల కోసం చట్టాలను మనం ఎందుకు అమలు చేయాలని ప్రధాని ప్రశ్నించారు. బ్రిటీష్ కాలం నాటి మైండ్‌సెట్ నుంచి దేశ ప్రజలు బయటపడాలన్నారు.

## హైడ్రాకు 50 కోట్ల నిధులు విడుదల


**మొదటి పేజీ తరువాయి...**

రూ.50 కోట్ల నిధులు విడుదల చేస్తూ పురపాలక శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. హైడ్రా ఆవిర్భావం తరువాత జీహెచ్‌ఎంసీ పరిధిలోని పలు చెరువులు, కుంటలు ఆక్రమణల నుండి విముక్తి పొందాయి. అక్రమ నిర్మాణాలను కూల్చివేసి నగరంలోని పర్యావరణాన్ని కాపాడేందుకు ఈ సంస్థ నిరంతర శ్రమ చేస్తోంది. హైడ్రాకు మరింత శక్తివంతమైన అధికారాలు ఇవ్వడం కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని ప్రవేశపెట్టింది. ఈ బిల్లు ద్వారా హైడ్రా అనేక విస్తృత అధికారాలను పొందుతూ, చెరువుల రక్షణలో కీలక పాత్ర పోషించనుంది. ప్రభుత్వం మంజూరు చేసిన నిధులను అధునాతన సాంకేతిక పద్ధతులు, వాహనాల కొనుగోలు, కార్యాలయ నిర్వహణకు ఉపయోగించనున్నారు. ఈ నిధులు హైడ్రా పనితీరుకు మరింత బలం చేకూరుస్తాయి. ఈ చొరవతో చెరువుల సంరక్షణ, పర్యావరణ రక్షణలో హైదరాబాద్ నగరం దేశానికే ఆదర్శంగా నిలిచే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. ఇదిలా ఉంటే బడంగ్‌పేట కార్పొరేషన్‌లో హైడ్రా కొరడా ఝు ళిపించింది. అల్మాస్‌గూడ 5వ డివిజన్‌లోని శ్రీ వెంకటేశ్వర కాలనీలో పార్కు స్థలాన్ని ఆక్రమించి, ఓ వ్యక్తి కంటైనర్ ఏర్పాటు చేసిన ఘటనపై హైడ్రా, పోలీసులు చర్యలు తీసుకున్నారు. కాలనీ వాసులు ఈ సమస్యను మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జ్, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి నివేదించారు. గతంలో ఈ ఘటనపై కమిషనర్, హైడ్రా, పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికీ, వెంటనే చర్యలు తీసుకోవడం లేదని వాసులు ఆందోళన వ్యక్తం చేశారు. ఫిర్యాదును సీరియస్‌గా తీసుకున్న లక్ష్మారెడ్డి, హైడ్రా, మున్సిపల్, పోలీసు ఉన్నతాధికారులతో మాట్లాడి భూకబ్జాలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మంగళవారం తెల్లవారుజామున హైడ్రా, మీర్‌పేట్ పోలీసులు సంయుక్తంగా చర్యలు చేపట్టి, పార్కు స్థలంలో ఏర్పాటు చేసిన కంటైనర్‌ను ధ్వంసం చేశారు.

# మంత్రులు ఎమ్మెల్యేలు అభివృద్ధి నివేదికలను సమర్పించండి

**మొదటి పేజీ తరువాయి...**

రావడం తెలిసిందే. సెకీ ఒప్పందంపై ఎలాంటి చర్యలు తీసుకోవాలనే అంశంపై చర్చించారు. అదానీ పవర్‌పై నిర్ణయం తీసుకునే వరకు పవర్ సప్లై అగ్రిమెంట్‌ని పెండిరగ్‌లో పెట్టాలని మంత్రివర్గం భావిస్తోంది. అదానీతో గత ప్రభుత్వం విద్యుత్ ఒప్పందం కారణంగా రూ. 1750 కోట్ల ముడుపులు చేతులు మారినట్లు ఆరోపణలు వచ్చాయి. ఏపీ కేబినెట్‌లో ఈ విషయాలను సహచర మంత్రులకు చంద్రబాబు వివరించారు. విద్యుత్ ధరలు తగ్గించకపోతే ఒప్పందాన్ని రద్దు చేసుకునే అవకాశం కనిపిస్తోంది. పెనాల్టీ చెల్లించడమే ఉత్తమమని మంత్రివర్గం భావిస్తోంది. అదానీతో విద్యుత్ ఒప్పందం రద్దు చేసుకుంటే రూ. 2100 కోట్లు పెనాల్టీగా చెల్లించాల్సి ఉంటుందని కీలకంగా చర్చించారు. మంగళవారం సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంత్రిమండలి సమావేశం అయింది. ఈ సమావేశంలో 10 అంశాలపై కేబినెట్‌లో కీలకంగా చర్చించారు. పలు పాలసీలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. 3గంటల పాటు సమావేశం సాగింది. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను మంత్రి కొలుసు పార్ధసారథి మీడియాకు వెల్లడిరచారు. ‘ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ అండ్ గ్లోబల్ కాంపిటేటివ్ సెంటర్స్ పాలసీ 2024-29కి ఆమోదం తెలిపాం. 2047లో భాగంగా ఒక కుటుంబానికి ఓ పారిశ్రామికవేత్త లక్ష్యాల సాధనకు ఈ పాలసీ ఉపయోగపడుతుంది. ప్రభుత్వం కో వర్కింగ్ స్పేస్‌లు, నైబర్ వర్కింగ్ స్పేస్‌లు క్రియేట్ చేయాలని నిర్ణయం. వర్క్ ఫ్రం హోంకు ఈ విధానం ఎంతో ఉపయోగపడనుంది. ఇలా స్పేస్‌లు డెవలప్ చేసే వారికి ఇన్సెంటివ్ ఇవ్వడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. అన్ని రకాల వ్యాపారాలతో పాటు ఐటీ కంపెనీలు అవే భవనాల్లో ఉండాలనే కోవర్కింగ్ స్పేస్ పనిచేస్తుంది‘ అని మంత్రి కొలను పార్ధసారధి తెలిపారు. వందమందికి వర్కింగ్ స్పేస్ ఏర్పాటు చేస్తే ఒక్కొక్కరికి రూ. 2వేలు చొప్పున ఇన్సెంటివ్ ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నాం. ఏపీ టెక్స్‌టైల్ అపరల్ అండ్ గార్మెంట్స్ పాలసీ 2024-29కి క్యాబినెట్‌లో ఆమోదం పొందింది. రూ.10 వేల కోట్లు పెట్టుబడులు ఈ రంగంలో రావాలని ప్రభుత్వం ప్రయత్నం చేస్తోంది. చేనేత కార్మికులకు, పద్మశాలీలకు ఈ పాలసీ వల్ల ఎంతో ఉపయుక్తం



అవుతుంది. ఈ పాలసీలో రాయితీలు పెద్ద ఎత్తున రాయితీ ఇస్తాం, పీపీపీ మోడ్‌లో అయిదు టెక్స్‌టైల్ పార్కులు ఏర్పాటు ఈ పాలసీ లక్ష్యం. ఏపీ మారిటైమ్ పాలసీకి క్యాబినెట్‌లో ఆమోదం. మూడు తాగునీటి ప్రాజెక్టులు ఆలస్యం అవ్వడం వల్ల జీవో 62 ద్వారా ప్రైజ్ ఎడెస్ట్‌మెంట్ చేయబోతున్నాం. ఉద్దానం తాగునీటి వసతి పులివెందుల, కర్నూలులో డోన్ నియోజకవర్గాలకు పదిన్నర లక్షల మందికి తాగునీటి సమస్య తీర్చడానికి నిర్ణయం. దీనిలో ఒకటి మాజీ ముఖ్యమంత్రి నియోజకవర్గం కాగా మరొకటి మాజీ ఆర్థిక మంత్రి నియోజకవర్గం. పీఎంఏవై అర్బన్ , పీఎంఏవై గ్రామీణ్ పథకాల ద్వారా కేటాయించిన గృహాలు కొనసాగించి నిర్మించడానికి క్యాబినెట్ ఆమోదం. పీఎంఏవై అర్బన్ , పీఎంఏవై గ్రామీణ్ పథకాల ద్వారా కేటాయించిన గృహాలు కొనసాగించి నిర్మించడానికి క్యాబినెట్ ఆమోదం. పర్యటక రంగానికి పారిశ్రామిక హోదా ఇవ్వడం ద్వారా కొత్త ఉద్యోగాలు కల్పన సాధ్యం అవుతుంది. రాజధాని అమరావతిని ఎలక్ట్రికల్ మొబిలిటీ నగరంగా అభివృద్ధి చేయాలని నిర్ణయం. రియల్ టైం గవర్నెన్స్‌ను తెచ్చి అప్పట్లో పాలనలో చంద్రబాబు రిఫార్మ్స్ తెచ్చారు. దీనికి సంబంధించి ఆర్టీజీ 4.0 అమలుకు ప్రతిపాదన. వాట్సాప్ ద్వారానే అన్ని రకాల సర్టిఫికెట్లు అందించే ఏర్పాట్లు చేస్తున్నాం‘ అని మంత్రి కొలుసు పార్ధసారధి తెలిపారు. అమరావతి రాజధాని పనులను కొంత మేరకు గత టీడీపీ ప్రభుత్వంలో పూర్తి చేశామని మంత్రి నారాయణ వ్యాఖ్యానించారు. జగన్ ప్రభుత్వం మూడు ముక్కలు ఆటలు ఆడి రాజధాని పనులను నిలిపేసిందని మండిపడ్డారు. ఆ పనులు ఆగిపోయినా ఏజెంట్లను అలాగే ఉంచారన్నారు. వారి మిషనరీ ఇక్కడే ఉండిపోయిందని చెప్పారు. అప్పట్లో ఇచ్చిన టెండర్ల రేటుకు ఇప్పుడు చేయలేమని కాంట్రాక్టర్లు అంటున్నారని, దీంతో సీఈలతో కమిటీ వేసి క్యాబినెట్‌లో అప్రూవ్ చేశామని గుర్తుచేశారు. ‘అమరావతి రాజధానిలో ట్రంక్ రోడ్డు, లే అవుట్ రోడ్లతో పాటు చాలా పనులను చేశారు. రూ.11, 471 కోట్ల పనులకు అథారిటీలో ఆమోదం రాగా ఇవాళ క్యాబినెట్‌లో కూడా చెప్పి ఆమోదం పొందేలా చేశాం. అమరావతిలో పనులు చేయకపోగా ఉన్న రోడ్లను, ఏసీలు, డోర్‌లను తీసుకువెళ్లారు ఈ నష్టం రూ.286.78 కోట్లుగా అంచనా వేశారు. జీఎస్టీ ఇప్పుడు టెండర్లు పిలవడం వల్ల రూ.452.35 లక్షలు పెరిగింది. 360 కిలో మీటర్లు ట్రంక్ రడ్లుకు ఎస్టిమేషన్ రూ.460 కోట్లు పెరిగాయి. 1200 కిలో మీటర్లు లే అవుట్ రోడ్లు, 3600 అపార్ట్‌మెంట్లు అందులో మేజర్ వర్క్ అయిపోయింది. అడ్మినిస్ట్రేటివ్ టవర్స్, అసెంబ్లీ, హైకోర్టు నిర్మాణాలు ఈ నెలాఖరులోగా టెండర్లు పిలిచి పనులను పూర్తిచేస్తాం. అప్పట్లో రూ. 41 వేల కోట్లు బడ్జెట్‌గా వేస్తే ఇప్పుడు 30శాతం పెరగనుందని మంత్రి నారాయణ తెలిపారు.

# హైదరాబాద్ అభివృద్ధికి ప్రతిపాదనలతో రండి

**మొదటి పేజీ తరువాయి...**

వచ్చాయని తెలిపారు. న్యూయార్క్, టోక్యో వంటి నగరాలకు పోటీనిచ్చే సత్తా ఉన్న నగరంగా హైదరాబాద్ ను తీర్చిదిద్దడమే తమ లక్ష్యమని సీఎం తెలిపారు. ఎన్నో కంపెనీలు ఇక్కడ ఉన్నాయని, ప్రభుత్వానికి 65 శాతం ఆదాయం ఇక్కడి నుండే వస్తుందన్నారు. తెలంగాణ మణిహారంగా రీజనల్ రింగ్ రోడ్డు నిర్మాణం సాగిస్తున్నామని, ఏడు వేల కోట్లతో హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కేంద్ర మంత్రి హోదాలో గల సికింద్రాబాద్ ఎంపీ కిషన్ రెడ్డి, కేంద్రంతో మాట్లాడి ఒక్క రూ.10 వేల కోట్లు తీసుకురావాలని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. మూసీ ప్రక్షాళన పేరిట తాము నిర్వాసితులకు అండగా నిలబడుతుంటే, అక్కడికి వెళ్లి నిద్రలు చేయడం మాని కేంద్రం నుండి నిధులు తీసుకురావాల్సిన భాధ్యత కిషన్ రెడ్డిపై ఉందన్నారు. ఇప్పటికీ ఒక్క రూపాయి కూడా కిషన్ రెడ్డి తీసుకు రాలేదని ఈ విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు. హైదరాబాద్ అభివృద్ధికి కేంద్రం సహకారం కావాలని, నిధులు తెస్తరా, గుజరాత్ కు వలసపోతారా అని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళనకు కేంద్రం నుంచి ఎంత నిధులు తీసుకొస్తవ్ అంటూ సీఎం ప్రశ్నించారు. పదేళ్లు తెలంగాణను భ్రష్టు పట్టించిన కేసీఆర్ ఇప్పుడు ఫామ్ హౌస్ కి పరిమితమై, తాము చేసే అభివృద్ధికి అడ్డు పెట్టడం ఎలా అంటూ ఆలోచిస్తున్నారని సీఎం రేవంత్ అన్నారు. ట్యాంక్ బండ్ నీరు పాలమాదిరిగా మారుస్తామని హామీలిచ్చి, పదేళ్లు అప్పుల ఊబిలోకి నెట్టేసిన ఘనత కేసీఆర్ కే దక్కుతుందన్నారు. బీఆర్ ఎస్ , బీజేపీలపై చర్చించేందుకు తాను సిద్ధమని, మీ పాలసీ డాక్యుమెంట్ ను తెలంగాణ సమాజానికి చూపించండంటూ సీఎం సవాల్ విసిరారు. హైదరాబాద్ నగర అభివృద్ధికి తాము కట్టుబడి, వేల కోట్ల రూపాయలతో ఎన్నో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టనున్నట్లు సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఉప ముఖ్యమంత్రి అధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేస్తామని, అఖిల పక్ష సమావేశం సైతం నిర్వహిస్తామన్నారు. బీజేపీ, బీఆర్ఎస్ లు ఏమేమి సలహాలు ఇస్తారో ఇవ్వండి అంటూ సీఎం పిలుపునిచ్చారు. రాజధాని గుండా ప్రవహిస్తున్న మూసీ నదికి పునరుజ్జీవం తీసుకువచ్చి మురికి కూపంలో ఉన్న ప్రజల జీవన ప్రమాణాలు పెంచుతామన్నారు. దాంతో పాటు హైదరాబాదు నగరాన్ని గ్లోబల్ సిటీగా మార్చి పర్యాటకంగా, అందంగా అభివృద్ధి చేసి, మూసిని జీవ నదిగా మార్చాలని తమ ప్రభుత ముందుకుపోతందన్నారు. ఇది ప్రతిపక్షాలకు ఇష్టం లేదని అందుకే అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. హైదరాబాద్ నగరం గుండా 55 కిలోమీటర్ల పైగా ప్రవహిస్తున్న మూసీ నదిని పూర్తిగా ప్రక్షాళన చేసి పునరుజ్జీవం తీసుకురావడానికి ప్రజా ప్రభుత్వం ముందుకు పోతున్నది. గోదావరి నీళ్లను తీసుకువచ్చి మూసీలో కలిపి పునరుజ్జీవం తీసుకువస్తామన్నారు. పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేసి విద్య ఉపాధి అవకాశాలు పెంచుతామన్నారు. ఇక రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కదిలించలేమన్న భయంతో కుట్రపూరితంగా బిఆర్ఎస్ తన సోషల్ మీడియా ద్వారా ప్రజలను రెచ్చగొడుతుందన్నారు. హైదరాబాద్ నగరం మీద ప్రేమ, పేదవాళ్లపై అభిమానం ఉంటే సహకరించాల్సింది పోయి కుట్రలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ నాయకులకు సూచించారు. హైదరాబాద్ నగరం అభివృద్ధి చెందితే ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ఈ సంవత్సరం బడ్జెట్లో హైదరాబాద్ మహానగర అభివృద్ధి కోసం పది వేల కోట్ల రూపాయలు కేటాయించామని గుర్తు చేశారు. హైదరాబాదులో ట్రాఫిక్ సమస్య లేకుండా వాహనదారులకు సజావుగా ప్రయాణించేందుకు అండర్ పాస్ బ్రిడ్జిలు, ఫ్లై ఓవర్లు నిర్మాణం చేసి రోడ్లు అభివృద్ధి చేశామన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని 400 మురికివాడల్లో నివాసం ఉంటున్న మహిళలను వ్యాపార వేత్తలుగా మార్చడానికి మెప్మా ద్వారా వడ్డీ లేని రుణాలు అందించాలని ప్రజా



ప్రభుత్వం ఆలోచన చేస్తుందని చెప్పారు. ఢిల్లీ లాంటి ముప్పు హైదరాబాదు నగరానికి రావొద్దన్న ముందు చూపుతో కాలుష్యం లేని నగరంగా తీర్చిదిద్దేందుకు ప్రయత్నిస్తున్నామన్నారు. హైదరాబాదు నగరం రాష్ట్రానికే తలమానికం కాదని దేశం గర్వించే విధంగా అభివృద్ధి చేయబోతున్న నగరంగా మారబోతున్నదని అన్నారు. ప్రపంచంలోనే గొప్ప నగరంగా మార్చాలన్న సంకల్పంతో పస రేవంత్ రెడ్డితో సహా మంత్రిమండలి సభ్యులందరం చర్చించి హైదరాబాదుకు కావలసిన అన్ని హంగులను తీసుకురావడానికి ప్రణాళిక బద్ధంగా ముందుకు పోతున్నామని వెల్లడిరచారు. 10 సంవత్సరాలు పరిపాలన చేసిన బిఆర్ఎస్ పాలకులు హైదరాబాద్ అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోలేదని విమర్శించారు. గత ప్రభుత్వాలు చేసిన అభివృద్ధికి రంగులు వేసుకుని పదేళ్లు కాలం వెళ్లదీశారని ఆరోపించారు. పదేళ్లు పాలించి పది పైసలు కూడా నగరం కోసం ఖర్చు చేయని బిఆర్ఎస్ పాలకులకు విమర్శలు చేసే అర్హత లేదన్నారు. రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం, నగరవాసులకు ఇప్పుడు అందుతున్న గోదావరి, కృష్ణ, మంజీరా నీటి పథకాలు ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వాలు తెచ్చిన ఫలితమేనని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. అనంతరం ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రభుత్వంపై విమర్శలను గుప్పిస్తున్న ప్రతిపక్షం పై మండిపడ్డారు. మూసి పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోవడం కాదు. అక్కడే గుడిసె వేసుకుని చిరస్థాయిగా జీవించి చూపించాలని అన్నారు. ప్రజలను మభ్య పెట్టడానికి మూసి పరివాహక ప్రాంతంలో ఒక రోజు నిద్రపోయి తర్వాత నుంచి ప్యాలెస్ లో ఉండడం సరికాదన్నారు. కాగా ప్రజా పరిపాలన విజయోత్సవాల్లో భాగంగా పలు ప్రాజెక్టులకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్, అర్బన్ డెవలప్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో రూ.5827 కోట్లతో చేపడుతున్న పలు అభివృద్ధి పనులను సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించారు. గ్రేటర్ పరిధిలో రూ.150 కోట్లతో పలు సుందరీకరణ పనులు, రూ.3,500 కోట్లతో రోడ్ల అభివృద్ధి పనులకు రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు. రూ.16.50 కోట్లతో నిర్మించిన భూగర్భ సంపులను ఆయన ప్రారంభించారు. దేశంలోనే అతిపెద్ద ఎస్టీపీని ముఖ్యమంత్రి ప్రారంభించారు. కేబీఆర్ పార్క్ చుట్టూ చేపట్టబోయే ఆరు జంక్షన్ల అభివృద్ధి, ఏడు ఫ్లైఓవర్లు, అండర్ పాస్ పనులకు సీఎం శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు భద్రత కిట్లను ఆయన అందించారు. అంతే కాకుండా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఇంటిగ్రేషన్‌తో కూడిన కొత్త ఆన్‌లైన్ బిల్డింగ్ అప్రూవల్, లేఅవుట్ అప్రూవల్ సాఫ్ట్‌వేర్‌ను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ విధానం ఫిబ్రవరి 2025 నుంచి అమల్లోకి రానుంది.

## మహా ముఖ్యమంత్రిగా ఫడ్నవిస్

**ముంబై డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటు కొలిక్కి వచ్చినట్లు తెలుస్తోంది. మహారాష్ట్ర తదుపరి ముఖ్యమంత్రిగా దేవేంద్ర ఫడ్నవీసే ఖాయంగా తెలిసింది. ప్రస్తుతం ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా ఉన్న ఏక్‌నాథ్ షిండే, డిప్యూటీ సీఎంగా బాధ్యతలు చేపట్టబోతున్నట్లు సంబంధిత వర్గాలు తాజాగా వెల్లడిరచాయి. డిసెంబర్ 5న ప్రమాణ స్వీకార కార్యక్రమం ఉంటుందని సదరు వర్గాలు స్పష్టం చేశాయి. అయితే, కేబినెట్ కూర్పు ఇంకా పూర్తి కాని కారణంగా, ఆ రోజు సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు మాత్రమే ప్రమాణం చేస్తారని సదరు వర్గాలు తెలిపాయి. సీఎంగా ఫడ్నవీస్, డిప్యూటీ సీఎంలుగా ఏక్‌నాథ్ షిండే, అజిత్ పవార్‌ల ప్రమాణ స్వీకారం ఉంటుందని సంబంధిత వర్గాలను ఊటంకిస్తూ జాతీయ మీడియా పేర్కొంటోంది. కాగా, ఇటీవలే జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో మహాయుతి కూటమి భారీ విజయాన్ని నమోదు చేసిన విషయం తెలిసిందే. కూటమిలోని బీజేపీకి 132 సీట్లు, షిండే సేనకు 57, అజిత్ పవార్ నేతృత్వంలోని ఎన్సీపీకి 41 సీట్లు దక్కాయి. ఈ నేపథ్యంలో అత్యధిక సీట్లు సాధించిన బీజేపీనే ఈసారి సీఎం పదవి చేపట్టబోతున్నట్లు ప్రచారం జరుగుతోంది. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న బీజేపీ నేత దేవేంద్ర ఫడ్నవీసే మహా తదుపరి ముఖ్యమంత్రి కావడం దాదాపు ఖాయమైనట్లు సమాచారం. అయితే, ఇందుకు షిండే వర్గం అభ్యంతరం వ్యక్తం చేస్తున్నట్లు తెలిసింది. ఈ కారణంగానే మహారాష్ట్రలో ప్రభుత్వ ఏర్పాటులో జాప్యం జరుగుతున్నట్లు కనిపిస్తోంది.

## ప్రశ్నించే వారిపై వేధింపుల కేసులు

**మొదటి పేజీ తరువాయి...**

బనాయించడమని విమర్శించారు. రుణమాఫీ విషయంలో దేవుళ్లను సైతం దగా చేసినవు అని అన్నందుకు యాదగిరి గుట్ట పోలీసు స్టేషన్‌లో తనపై తప్పుడు కేసు పెట్టించాడని రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఇచ్చిన హామీలను ఎగవేస్తున్న నిన్ను ఎగవేతల రేవంత్ రెడ్డి అని అన్నందుకు బేగం బజార్ పోలీసు స్టేషన్‌లో తప్పుడు కేసు పెట్టించినవని అన్నారు. సోషల్ మీడియాలో ఎవరో పెట్టిన పోస్టుకు సైబర్ క్రైం పోలీసు స్టేషన్ లో నా మీద సంబంధం లేని కేసు పెట్టించినవని విమర్శించారు. పార్టీ కార్యక్రమంలో మాట్లాడితే కోడిగుడ్డుమీద ఈకలు పీకి, తలాతోక లేని కేసొకటి మానకొండూరులో అక్రమ కేసు పెట్టించినవని అన్నారు. నీ రెండు నాల్కల వైఖరిని బట్టబయలు చేసినందుకు, ప్రజాక్షేత్రంలో నిలదీసినందుకు తట్టుకోలేక ఇవాళ పంజాగుట్ట స్టేషన్‌లో మరో తప్పుడు కేసు పెట్టించారని తెలిపారు. నువ్వు లక్ష తప్పుడు కేసులు పెట్టించినా, నేను ప్రజల పక్షాన ప్రశ్నించడం ఆపనని హరీశ్‌రావు స్పష్టం చేశారు. ప్రజా కోర్టులో, ప్రజా తీర్పుతో నీకు తగిన శిక్ష పడేంత వరకు ఆగనని తెలిపారు.

## తమిళనాడులో భారీ తుఫాను

**విల్లుపురం డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** ఫంగల్ తుఫాను తమిళనాడులో భారీ విధ్వంసం సృష్టించింది. భారీ వర్షాలు, తుఫాను కారణంగా వరదలు రాష్ట్రంలో భారీ నష్టం కలిగించాయి. ఈ బీభత్సంలో చాలా మంది మరణించారు. రాష్ట్రంలో సంభవించిన విపత్తు, అక్కడి పరిస్థితులపై ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్‌తో ప్రధాని నరేంద్ర మోదీ మాట్లాడారు. రాష్ట్రానికి అన్ని విధాలా సాయం చేస్తామని ప్రధాని మోదీ హామీ ఇచ్చారు. మంగళవారం ముఖ్యమంత్రి స్టాలిన్‌తో ప్రధాని మోదీ మాట్లాడారని, రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో వరదల పరిస్థితిపై సమాచారం అందుకున్నారని ప్రభుత్వానికి సంబంధించిన అధికారిక వర్గాలు తెలిపాయి. స్టాలిన్‌కు కేంద్ర ప్రభుత్వం నుంచి అన్ని విధాలా సహాయ, సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. తమిళనాడులోని ఉత్తర ప్రాంతంలోని విల్లుపురం జిల్లాలో సోమవారం భారీ నుంచి అతిభారీ వర్షాల కారణంగా అపూర్వమైన వరదలు సంభవించాయి. వంతెనలు, రోడ్లు నీటమునిగడంతో పలు గ్రామాలు, నివాస కాలనీలకు రాకపోకలు నిలిచిపోయాయి. వేల ఎకరాల్లో వేసిన పంటలు కూడా నీట మునిగాయి. ఇదిలా ఉండగా, తిరువణ్ణామలైలో డిసెంబర్ 1 రాత్రి కురిసిన వర్షాల సమయంలో బురద జారడం, కొండపై నుండి పడిన రాయి కారణంగా ఐదు మృతి చెందారు. అంతకుముందు సోమవారం ముఖ్యమంత్రి స్టాలిన్ మాట్లాడుతూ ఫెంగల్ తుఫాను రాష్ట్రంలో భారీ విధ్వంసం సృష్టించిందని అన్నారు. రెండు వేల కోట్లు మధ్యంతర సాయాన్ని వెంటనే విడుదల చేయాలని ప్రధాని మోదీని కోరారు. దెబ్బతిన్న మౌలిక సదుపాయాలు, జీవనోపాధిని తాత్కాలిక పునరుద్ధరణకు పరిపాలన ద్వారా ఈ మొత్తాన్ని ఉపయోగిస్తామని ఆయన చెప్పారు. ఫెంగల్ తుఫాను గత నెల నవంబర్ 23న అల్పపీడనంగా ఏర్పడి దక్షిణాది రాష్ట్రమైన తమిళనాడులోని 14 జిల్లాల్లో భారీ విధ్వంసం సృష్టించింది. తొలుత తిరువారూరు, తంజావూరు, మైలాడుతురై, నాగపట్నం జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయని ప్రధాని మోదీకి రాసిన లేఖలో సీఎం స్టాలిన్ తెలిపారు. దీంతో పాటు రాజధాని చెన్నై, తిరువళ్లూరు, చెంగల్‌పట్టు, కాంచీపురం, విల్లుపురం తదితర జిల్లాల్లో భారీ వర్షాలు కురిశాయి. ఆ తర్వాత డిసెంబర్ 1న ఈ ప్రాంతాల్లో తుపాను తాకడంతో కడలూరు, కళ్లకురిచ్చి, విల్లుపురం, తిరువణ్ణామలైలో రోడ్లు, విద్యుత్ లైన్లకు భారీ నష్టం వాటిల్లింది. గంటకు 90 కిలోమీటర్ల వేగంతో గాలులు వీయడంతో పలుచోట్ల నేలకొరిగాయి. దీంతో పాటు అంతర్భాగంలోని ధర్మపురి, రాణిపేట, కృష్ణగిరి, వేలూరు, తిరుపత్తూరు జిల్లాల్లో కూడా భారీ వర్షాలు, వరదల వల్ల భారీ నష్టం వాటిల్లింది. ఈ ప్రకృతి వైపరీత్యం కారణంగా దాదాపు 69 లక్షల కుటుంబాలు, 1.5 కోట్ల మంది ప్రజలు తీవ్రంగా నష్టపోయారు. సిఎం స్టాలిన్ ప్రకారం, తిరువణ్ణామలై, విల్లుపురం, కళ్లకురిచి జిల్లాల్లో ఒక్క రోజులో మొత్తం సీజన్ సగటు (50 సెం.మీ కంటే ఎక్కువ) కు సమానమైన వర్షపాతం నమోదైంది. దీని కారణంగా ఇక్కడ వరదలు వంటి పరిస్థితి ఏర్పడిరది. మౌలిక సదుపాయాలు, పంటలకు భారీ నష్టం జరిగింది. ఈ జిల్లాల్లో సహాయ, సహాయక చర్యలను పర్యవేక్షించేందుకు సీనియర్ మంత్రులు, అధికారులను నియమించగా, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్ (ఎన్‌డిఆర్‌ఎఫ్) 9 బృందాలు, రాష్ట్ర విపత్తు ప్రతిస్పందన దళం (ఎస్‌డిఆర్‌ఎఫ్) 9 బృందాలను మోహరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ నష్టాలను ప్రాథమికంగా అంచనా వేసినప్పుడు తాత్కాలిక పునరుద్ధరణ ప్రయత్నాలకు దాదాపు రూ.2,475 కోట్లు అవసరమని తేలిందని సీఎం చెప్పారు.

## ఈనెల 5న ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

**మొదటి పేజీ తరువాయి...**

ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను అప్పుల కుంపటిగా మార్చిందని మండిపడ్డారు. ప్రతి నెల రూ.6 వేల 500 వందల కోట్లు అసలు, వడ్డీ కలిపి చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. రేషన్ కార్డు లేని వారికి ప్రభుత్వం ఇటీవల గుడ్ న్యూస్ చెప్పింది. రేషన్ కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి గతంలో వెల్లడిరచారు. రేషన్ కార్డు లేని పేద ప్రజలకు ఇది నిజంగా శుభవార్తనే చెప్పాలి. ఖమ్మం జిల్లా కూసు మంచిలోని క్యాంప్ కార్యాలయంలో గత నెలల జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్. షేర్లులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. కాగా గతంలో రేషన్ ?కార్డు లేకపోయినా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేసింది. మొదటి విడతలో వీరికి ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలిపింది. ఈ విషయాన్ని స్వయంగా రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వెల్లడిరచారు. ఖమ్మం జిల్లా కూసుమంచిలోని క్యాంప్ కార్యాలయంలో సోమవారం జరిగిన నియోజకవర్గ పరిధి సమావేశంలో ఈ ప్రకటన చేశారు. తిరుమలాయపాలెం మండలం కాంగ్రెస్ శ్రేణులు, అధికారుల సంయుక్త సమావేశం నిర్వహించారు. ఈ సమావేశం అనంతరం మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ మొదటి విడతలో పేదలు, నిరుపేదల విభాగాలుగా పరిశీలించి ఇళ్లు మంజూరు చేయాలని నిర్ణయించామని తెలిపారు. రెండో విడత నుంచి మాత్రం రేషన్‌కార్డే ప్రామాణికంగా తీసుకుంటామని స్పష్టం చేశారు. త్వరలోనే రేషన్‌కార్డుల జారీ ప్రక్రియ ప్రారంభం అవుతుందని పేర్కొన్నారు. గ్రామాల్లో వృద్ధాప్య, దివ్యాంగులు, వితంతువులు తదితర పింఛనుకు అర్హులను గుర్తించి తమ దృష్టికి తీసుకురావాలని అధికారులకు మంత్రి పొంగులేటి సూచించారు.

## బీఆర్ఎస్ గురుకుల బాటలో ఉద్రిక్తత

**మొదటి పేజీ తరువాయి...**

బీఆర్ఎస్ నాయకులు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. మడికొండ సీఐ పుల్యాల కిషన్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నేత రాకేశ్ రెడ్డిని అరెస్ట్ చేసేందుకు ప్రయత్నం చేశారు. దీంతో గులాబీ పార్టీ నాయకులు అడ్డుకునే ప్రయత్నం చేయగా, ఇరువర్గాల మధ్య కొద్దిసేపు మాటల యుద్ధం నడిరచింది. అప్పటికే పోలీసులు బలగాలు అక్కడ మోహరించడం, బీఆర్ఎస్ నేతలకు, వారికి మధ్య తోపులాట జరగడంతో కొద్దిసేపు అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం ఏర్పడిరది. పరిస్థితి చేయి దాటే అవకాశం ఉంటడంతో రాకేష్ రెడ్డితో పాటు బీఆర్ఎస్ పార్టీకి చెందిన దాదాపు 50 మంది కార్యకర్తలను మడికొండ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించారు. దాదాపు గంట పాటు అక్కడ ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడగా.. అరెస్ట్ అయిన బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వం, పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. గురుకులాలు బాగయ్యేంత వరకూ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని వెంబడిస్తూనే ఉంటామని.. బీఆర్ఎస్ నేత రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు. మడికొండ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరలించిన నేపథ్యంలో ఆయన మీడియాతో మాట్లాడారు. అరకొర వసతులతో నిర్వహిస్తున్న గురుకులాల్లోని సమస్యలను తెలుసుకునేందుకు ‘గురుకుల బాట’ కార్యక్రమా న్ని నిర్వహిస్తున్నట్టు వివరించారు. విద్యార్థుల సమస్యలు తెలుసుకునేందుకు వచ్చిన తమను పోలీసులు అడ్డుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. తామేమీ సంఘ విద్రోహ శక్తులం కాదన్నారు. అరకొర వసతులతో అవస్థలు పడుతున్న విద్యార్థులకు సహాయం చేయడానికే వచ్చామని, అంతే తప్ప రాజకీయాలు చేయడానికి రాలేదని రాకేష్ రెడ్డి స్పష్టం చేశారు. గతంలో కూడా పాఠశాలల్లో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని, ఎన్నడూ ఇంత నిర్బంధం చూడలేదన్నారు. దేశ చరిత్రలో ఎక్కడా లేని విధంగా గడిచిన పది నెలల కాలంలోనే మొత్తంగా 49 మంది విద్యార్థులు మరణించారని.. రాకేష్ రెడ్డి ఆరోపించారు. సుమారు 1500 మంది విద్యార్థులు తీవ్ర అస్వస్థతకు గురై ఆసుపత్రి పాలయ్యారన్నారు.





నారాయణపేట జిల్లా ఊట్కూరు మండల కేంద్రంలోని పగిడిమరి గ్రామంలో ప్రభుత్వ ఉర్దూ మీడియం పాఠశాలలో అంగన్వాడి సెంటర్ కూడా ఉన్నది పాఠశాల గేటు ముందు మురికి నీళ్లు వెళుతున్నాయి. నీళ్లు ఆగటం వలన దోమలు ఈగలు ఇబ్బంది ప్రధాన ఉపాధ్యాయులకు వివరాలు కోరగా గ్రామ పంచాయతీ కార్యదర్శి పలుమార్లు తెలియచేశామని ప్రధానోపాధ్యాయులు వివరించారు. అధికారుల నిర్లక్ష్యం విద్యార్థుల పాలిట శాపంగా మారిందని తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తపరిచారు. ఇకనైనా అధికారులు మురికినీటి నిలువ లేకుండా చూడాలని వారు కోరారు.

*–నారాయణపేట, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):*

## పాఠశాలలో పందుల తిష్ఠ



**నారాయణపేట, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** నారాయణపేట జిల్లా ఊట్కూర్ మండల కేంద్రంలోని చిన్న పొర్ల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల లో విద్యార్థులు మధ్యాహ్నం భోజనం చేసేటప్పుడు పందుల వలన ఇబ్బంది పడుతున్న విద్యార్థులు. పందులు వంటగది సమీపంలో కుళ్లాయిల సమీపంలో పందులు తిరగటం వలన సకాలంలో భోజనం చేయలేక పోతున్న విద్యార్థులు. పాఠశాలలోకి పందులు రాకుండా చూడాలని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## తుఫాను బాధితులకు నిత్యావసరాలు అందజేత



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి పట్టణంలో ఫెంగల్ తుఫాన్ కారణంగా రాజీవ్ నగర్ లోని పనసకోన కాలువ పొంగి లోతట్టు ప్రాంతాలు నీట మునిగిన బాధితులకు బొజ్జల సుదీర్ రెడ్డి ఆదేశాల మేరకు నిత్యావసరాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు విజయ కుమార్, 20 వార్డ్ అధ్యక్షులు బాబు రెడ్డి, ప్రధాన కార్యదర్శి షేక్ మీర్జా, పట్టణ మహిళా అధ్యక్షురాలు సుమతి, సురేష్, తెలుగుదేశం కార్యకర్తలు గోపాల్ యాదవ్ వెంకటేశులు ఆచారి రెవెన్యూ సిబ్బంది ఆధ్వర్యంలో నిరాశ్రయులకు నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు.

## ములుగు జిల్లా యాదవ కమిటీ సమావేశం



**ములుగు, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** జిల్లా కేంద్రంలో తెలంగాణ యాదవ మహాసభ సమావేశం ఈ నెల 6వ తేదీ శుక్రవారం ఉదయం 10 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలోని యాదవ మహాసభ కార్యాలయంలో జరుగ నుందని రాష్ట్ర కార్యదర్శి కోరే రవి యాదవ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సమావేశంలో నూతన కమిటీ ఎన్నికలు జరుగనున్నాయని అందుకుగాను ములుగు జిల్లా లోని యాదవ ప్రతినిధులు, యువత, కులస్తులందరూ ఈ సమావేశానికి హాజరు కావాలని సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వర్ణం చందర్ రాజ్ యాదవ్, రవి యాదవ్ కోరారు.

## అమీన్ పూర్ లో ప్రజా పాలన విజయోత్సవం





**అమీన్ పూర్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** ప్రజా పాలన విజయోత్సవ కార్యక్రమంలో భాగంగా అమీన్పూర్ పూరపాలక సంఘంలో రోజు అర్బన్ డే వేడుకలో భాగంగా మున్సిపల్ కార్యాలయం నుండి మహాత్మా గాంధీ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ సిబ్బందికి ఎస్ ఎల్ జి హాస్పిటల్స్ నిజాంపేట్ వారి సహకారంతో హెల్త్ క్యాంపు ,మున్సిపల్ సిబ్బందికి పి పి ఈ కిట్ల పంపిణీ, పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా) ఆధ్వర్యంలో 9 మహిళ సంఘ సభ్యులకు కోటి, ఐదు లక్షల రూపాయల చెక్కులను మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జ్యోతి రెడ్డి, కౌన్సిలర్ భాశేటి కృష్ణ, కల్పనఉపేందర్ రెడ్డి, కొల్లూరి గోపాల్, ప్రమోదర్ రెడ్డి, కోఆప్షన్ సభ్యులు తలారి రాములు, మున్సిపల్ ఆర్ ఓ మధుసూదన్ రెడ్డి, టి పి ఓ పవన్, మున్సిపల్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మనో ధైర్యంతోనే వికలాంగులు విజయం సాధించ గలరు

### ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**మౌలాలి, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** కాప్రా పట్టణ వికలాంగుల సమాఖ్య స్పెషల్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో కాప్రా డివిజన్లో నిర్వహించిన ప్రపంచ వికలాంగుల దినోత్సవం కార్యక్రమానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ వికలాంగుల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ అంగవైకల్యం మనోస్థైర్యానికి అడ్డు కాదని ఎంతో గొప్ప విజయాలు సాధించి ప్రపంచ స్థాయిలో పేరు సంపాదించుకుని ఎన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించిన వారిలో దివ్యాంగులది ప్రత్యేక విశిష్టమైన స్థానం అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో వికలాంగులకు ప్రత్యేక స్థానాన్ని ఇస్తూ గతంలో 500 రూపాయలు ఉన్న వికలాంగుల పెన్షన్ 4016 రూపాయలు చేసి వారి ఆత్మస్థైర్యాన్ని పెంచి వారి కాళ్ళ పైన వారు నిలబడి జీవన విధానాన్ని మెరుగు పరుచుకునే విధంగా కేసీఆర్ ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందని అలాగే ప్రభుత్వ పథకాల సంబంధించిన ఏ పథకమైన దివ్యాంగులకు ముఖ్య పాత్ర ముందు ప్రాధాన్యత ఇవ్వడం జరిగింది. కెసిఆర్ డబుల్ బెడ్ రూమ్ పథకంలో వికలాంగులు రెండు మూడు, ఆపై అంతస్తులకు చేరుకోవడం చాలా ఇబ్బందికరమైన విషయంగా పరిగణించి మొదటి అంతస్తులో వారికి ప్రాధాన్యత ఇచ్చి ఇళ్ల పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జేరిపోతుల ప్రభుదాస్, దేవేందర్ రెడ్డి, మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బైరి నవీన్ గౌడ్ మహిపాల్ రెడ్డి, స్పెషల్ ఫ్రెండ్స్ డైరెక్టర్ స్వాతి, కాప్రా పట్టణ వికలాంగులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో ఎక్స్ స్టెమ్ ల్యాబ్ ప్రారంభం





**శ్రీకాళహస్తి, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తిలోని జిల్లా పరిషత్ పాఠశాలల్లో ఘనంగా యెన్.ఎక్స్ స్టెమ్ ల్యాబ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా విచ్చేసిన మండల విధ్యాశాఖ అధికారులు భువనేశ్వరి, బాలయ్య మాట్లాడుతూ శ్రీకాళహస్తి లోని మూడు ఉన్నత పాఠశాలల్లో యెన్. ఎక్స్ స్టెమ్ ల్యాబ్ ప్రారంభోత్సవం చేయడం చాలా ఆనందంగా ఉందని, గత రెండు సంవత్సరాలనుండి షెల్ ఇండియా సహకారంతో స్మైల్ ఫౌండేషన్ వాళ్ళు తిరుపతి జిల్లా లోని 38 పాఠశాలకి ఐక్యరాజ్య సమితి ప్రతిపాధించిన ప్రాపంచిక సుస్థిర అభివృద్ధి లక్ష్యాలపై అవగాహన కల్పిస్తూ స్టెమ్ శిక్షణ తరగతులు నిర్వహించడం జరుగు తుందన్నారు. తద్వారా విద్యార్థులకి సైన్స్ ప్రాజెక్ట్ పై అవగాహన పెరిగి నూతన ఆలోచనా విధానాలతో కొత్తగా ప్రాజెక్ట్స్ తయాచేస్తూ భవిష్యత్ తరాలకి అవసరమైన సదుపాయలను ఎలా అందించాలో తెలుసుకోగలుగు తున్నారని, కొత్తగా ఒక్కొక్క పాఠశాలకి రెండు లక్షల విలువ చేసే (స్మార్ట్ టి.వి,లాప్ టాప్, ఇన్వెర్టర్, సైన్స్ ప్రాజెక్ట్స్ మెటీరియల్, కార్నర్ పెయింటింగ్) ఎన్.ఎక్స్ స్టెమ్ ల్యాబ్ తిరుపతి జిల్లాలోని 10 పాఠశాలల్లో ఏర్పాటు చేయడం జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశ్వరి, బృందా దేవి జయసుధ మాట్లాడుతూ షెల్, స్మైల్ ఫౌండేషన్ వారు ఇలాంటి మరెన్నో సహకారాలు తమ పాఠశాలకు అందించాలని కోరుతూ వారికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి స్మైల్ ఫౌండేషన్ ప్రతినిధిగా విచ్చేసిన రాష్ట్ర సమన్వయ కర్త విజయ సారధి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదములు తెలుపుతూ, ఇలాంటి సహాయ సహకారాలతో ముందుకు వెళ్తూ మరిన్ని విజయాలు అందుకుందామని ఆశభావం వ్యక్తం చేశారు. కార్యక్రమానికి పాఠశాల ఉపాధ్యాయని, ఉపాధ్యాయులు, సిబ్బంది, పాఠశాల కార్యనిర్వహణ కమిటీ సభ్యులు, విద్యార్థిని, విద్యార్థులు, స్మైల్ ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

# తూఫ్రాన్ మున్సిపాలిటీలో ప్రజా పాలన విజయోత్సవం



**తూప్రాన్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** తూప్రాన్ పురపాలక సంఘు పరిధిలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన విజయోత్సవాలలో తూప్రాన్ మున్సిపల్ చైర్పర్సన్ మామిండ్ల జ్యోతి ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించినారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గజ్వేల్ మాజీ శాసనసభ్యులు తూముకుంట నర్సారెడ్డి హాజరైనారు. ఇందులో భాగంగా ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా బ్యూటీ పార్లర్ ను ప్రారంభించారు. అనంతరం పురపాలక సంఘు కార్యాలయం నుండి బస్టాండ్ వరకు భారీ ర్యాలీనీ నిర్వహించినారు తదుపరి మున్సిపల్ కార్మికులకు మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటుచేసి సిబ్బందికి వైద్యాన్ని అందించారు. మున్సిపల్ సిబ్బందికి భోజన సదుపాయాన్ని కల్పించారు. ఇందిరా మహిళా శక్తి పథకంలో భాగంగా స్ట్రీట్ వెండర్ చెక్కు బ్యాంకు చెక్కును లబ్ధిదారులకు అందించారు. మున్సిపల్ కార్మికులకు పిపిఈ కిట్లు పంపిణీ చేశారు. ఇందులో కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి, కౌన్సిలర్లు కొడిప్యాక నారాయణ గుప్తా, పల్లెర్ల జ్యోతి, రవీందర్ గుప్తా, శ్రీశైలం గౌడ్, జిన్న భగవాన్ రెడ్డి, కుమ్మరి రఘుపతి, రవీందర్ రెడ్డి, బాణాపురం రాజు, మామిడి వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, బజారు విశ్వరాజ్ మహేందర్ రెడ్డి, దీపక్ రెడ్డి, నాగరాజ్ గౌడ్ చిట్టిమిల అనిల్, ఎండి ఉమార్, దుర్గం నాగేష్, విక్టల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, జింక మల్లేశం, అజార్ షారుక్ తదితరులున్నారు.

# ఏడాదిలో ఉప్పల్ కు 200 కోట్ల నిధులు



### నియోజకవర్గంలో ప్రజా పాలన ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి

**ఉప్పల్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణలో అధికారంలోకి వచ్చి ఏడాది అవుతున్న సందర్భంగా ప్రజా పాలన ఉత్సవాలను నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించాలని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ పరమేశ్వర్ రెడ్డి పిలుపునిచ్చారు. జిల్లా అధ్యక్షుడు హరివర్ధన్ రెడ్డి, నియోజకవర్గ కోఆర్డినేటర్ కసబ శ్రీనివాస్ తో కలిసి మంగళవారం మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పాలన అంటేనే ప్రజా పాలన అని, అధికారంలోకి రాగానే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మొదలు పెట్టారన్నారు. దేశంలో ఏ ప్రభుత్వం చేయని విధంగా ఏకకాలంలో 21వేల కోట్లతో రైతు రుణమాఫీ చేసిన సర్కార్ రేవంతన్న సర్కార్ అని పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. గతంలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలున్న చోట ఒక్క రూపాయి నిధులు కూడా వచ్చేవి కావని, కానీ ఉప్పల్ నియోజకవర్గ ప్రజల మీద ఉన్న ప్రేమతో సీఎం రేవంత్ రెడ్డి ఈ ఏడాదిలోనే ఏకంగా 200 కోట్ల నిధులు ఇచ్చారని పరమేశ్వర్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. ఉప్పల్ నియోజకవర్గంలోని ప్రతి డివిజన్ లో ప్రజా పాలన ఉత్సవాలు జరపాలని ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పథకాలను వివరిస్తూ, రాబోయే రోజుల్లో చేసే పనులను వివరించాలని మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా అధ్యక్షులు హరివర్ధన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ ,చర్లపల్లి కాప్రా డివిజన్ కార్పొరేటర్లు రజిత రెడ్డి బొంతు శ్రీదేవి స్వర్ణరాజ్ శివమణి మాజీ కార్పొరేటర్ ధనపాల్ రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తౌఫిక్ కంది ఆగి రెడ్డి కృష్ణ రెడ్డి సుధాకర్ రెడ్డి, చెన్ రెడ్డి రఘు పతి రెడ్డి తవీడబోయిన గిరిబాబు,సీత రామ్ రెడ్డి,బజారు జగన్నాథ్ గౌడ్, రాఘవ రెడ్డి, లింగంపల్లి రామకృష్ణ, గడ్డం యాదగిరి ఆకారపు అరుణ్ పటేల్,ఉప్పల్ నియోజకవర్గం అన్ని డివిజన్ అధ్యక్షులు బాకారం లక్ష్మణ్ నాగ శేషు, సింగిరెడ్డి వెంకట్ రెడ్డి, అంజయ్య కాప్రా సాయి శ్రీకాంత్ గౌడ్, విజయ్ కుమార్, రఫీక్, రాజేష్ ముదిరాజ్, విట్టల్ నాయక్, నాగిళ్ల బల్ రెడ్డి, పూర్ణ యాదవ్ తెల్కల మోహన్ రెడ్డి, నెమలి అనిల్ కుమార్ ఈగ అంజన్న, అమరేశ్వరి బొక్క సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమానికి ఊపిరి పోసిన శ్రీకాంతా చారి

### శ్రీకాంత చారి చిత్రపటానికి నీలం మధు నివాళులు



**పటాన్ చెరు, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** మలిదశ తెలంగాణ ఉద్యమానికి తన ఆత్మ బలిదానంతో ఊపిరులుది ఉద్యమం ఎగిసేలా చేసిన మహనీయుడు శ్రీకాంతాచారి అని కాంగ్రెస్ నేత నీలం మధు ముదిరాజ్ అన్నారు. మంగళవారం శ్రీకాంత్ చారి వర్ధంతిని పురస్కరించుకొని చిట్కుల్లోని ఎన్ఎంఆర్ క్యాంప్ కార్యాలయంలో శ్రీకాంత్ చారి చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నీలం మధు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమం సాగుతున్న సమయంలో ఉద్యమాన్ని అణచడానికి అప్పటి సమైక్యాంధ్ర పాలకులు పన్నాగాలు చేస్తున్న తరుణంలో తన ఆత్మబలిదానంతో ఉద్యమం నిలబడాలని పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకుని జై తెలంగాణ నినాదాలతో ఉద్యమకారుల్లో స్ఫూర్తి నింపారని కొనియాడారు. ఆనాడు ఆ మహనీయుడు ఆత్మ బలిదానంతో తెలంగాణ సమాజమంతా ఉవ్వెత్తున ముందుకు కదలి ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం ఉద్యమాన్ని ఉధృతం చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. గత ప్రభుత్వం నిర్లక్ష్యం చేసిన ఉద్యమకారుల కుటుంబాలను రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి గౌరవిస్తుందన్నారు.



పెద్ద పల్లి మాజీ ఎంపీ గొట్టే భూపతి సతీమణి, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు తల్లి గొట్టే శాంత అనారోగ్యంతో బాధపడుతూ మృతి చెందడంతో వారి నివాసం కరీంనగర్ కు వెళ్లి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, బిఆర్ఎస్ నాయకులు గంధం నాగేశ్వర్ రావు, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

*–ఉప్పల్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):*

## టిడిపి సభ్యత్వంతో భవిష్యత్తుకు భరోసా



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** టిడిపి సభ్యత్వంతో కార్యకర్తలకు ప్రయోజనాలు మెండుగా వుంటాయని సోములవారిపల్లె టిడిపి నాయకులు తెలిపారు. మంగళవారం సోముల్లవారేపల్లె పంచాయతీ ఈశ్వర్ రెడ్డి నగర్ 9,10 వార్డు సభ్యత్వ నమోదు కార్యక్రమం వారి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు, కలిగే ప్రయోజనాలను ప్రజలకు వివరించి, పార్టీ సభ్యత్వ నమోదులు చేయించారు. 100 రూపాయలతో రెండు సంవత్సరాల సభ్యత్వం తీసుకుంటే ప్రమాద బీమా ఐదు లక్షలు రూపాయలు కుటుంబ సభ్యుల అవసరాల కోసం ప్రమాద బీమా వస్తుందని వివరించారు. టిడిసి సభ్యుల సభ్యత్వంతో ప్రతి కార్యకర్తకు భరోసా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కార్యకర్తలు మోహన్ రెడ్డి, చల్లమయ్య, సుభాన్, అమీర్, ఇమామ్ హుస్సేన్, గౌస్ బాష తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించాలి



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించాలని మున్సిపల్ కమిషనర్ మల్లికార్జున తెలిపారు. మంగళ వారం ఆయన పట్టణ పర్యటనలో భాగంగా రామేశ్వరంలోని వాటర్ హెడ్ వర్క్స్ వద్ద వాటర్ ట్రీట్మెంట్ ప్లాంటును సందర్శించారు. అక్కడ జరిగే నీటి శుద్ధి ప్రక్రియను పరిశీలించి వాటి గురించి సంబంధిత అధికారులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ఇంజనీర్లు కె.సురేంద్రనాథ్ రెడ్డి, టీ.వీర కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## బాలకృష్ణ నగర్ కు డ్రైనేజీ నిర్మాణానికి నిధులు మంజూరు

### విష జ్వరాల భారీ నుండి కాపాడండని మంత్రిని కలిసిన కాలనీ నేతలు



**రామంతాపూర్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** రామంతాపూర్ బాగయత్ బాలకృష్ణ నగర్ కాలనీలో డ్రైనేజీ సమస్య రోజు రోజుకి తీవ్రత అవ్వడంతో కాలనీ వాసులు విష జ్వరాలు బారిన పడుతున్నారని డ్రైనేజీ లైను లేక సెప్టిక్ ట్యాంక్ నుంచి డ్రైనేజీ నీరు రోడ్డుపై పారుతున్నాయని హైదరాబాద్ ఇన్ చార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతి పత్రం అందజేశారు. స్పందించిన మంత్రి పొన్నం ప్రభాకర్ వెంటనే జలమండలి ఎండి అశోక్ రెడ్డి కి తక్షణమే బాలకృష్ణ నగర్ కాలనీకు డ్రైనేజీ లైన్ మంజూరు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి మహేశ్వర్ రెడ్డి,నాగేష్, రఫిక్, క్రిష్ణ ఏ.విజయేందర్ రెడ్డి పాల్గొన్నారు.

## ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే సతీమణి



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** మాజీ మంత్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి సతీమణి బొజ్జల బృందమ్మ ఆకస్మిక తనిఖీ చేసారు, అక్కడ ఉన్న రోగులు బృందమ్మ వచ్చి పీహెచ్ సర్టిఫికెట్స్ కోసం ఇబ్బంది పడుతున్నామని ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ మాట్లాడుతూ వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని కోరారు. కావలసిన సౌకర్యాలు కల్పించడం కోసం కావలసిన పరికరాలను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయిస్తామన్నారు.




మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని చందన చెరువు కట్టపై కార్పొరేషన్ బీఆర్ఎస్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి ఆధ్వర్యంలో అమరవీరుల స్థూపం వద్ద తెలంగాణ మలిదశ ఉద్యమ అమరుడు శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి పలువురు ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ ఫ్లోర్ లీడర్ అర్కల భూపాల్ రెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు జమాల్పూర్ బాలరాజు, గోపి యాదవ్, యువ నాయకులు పాల్గొన్నారు.

*–బాలాపూర్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):*

## గుండ్ల పోచంపల్లి లో.. ప్రజా పాలన విజయోత్సవ వేడుకలు



**మేడ్చల్, నవంబర్ 3 (నిఘా న్యూస్):** గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ కార్యాలయ ఆవరణలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు గుండ్ల పోచంపల్లి పురపాలక సంఘం చైర్పర్సన్ మద్దుల లక్ష్మి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపాలిటీలో ర్యాలీ నిర్వహించి మహిళా గ్రూప్ సంఘాలకు కోటి 37 లక్షల రూపాయల నిధులు మంజూరు చేశారు. అనంతరం మున్సిపాలిటీ మహిళా సిబ్బందికి సన్మానం, హెల్త్ చెకప్ తో పాటు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఏ.స్వామి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, పురపాలక సంఘం సిబ్బంది, వివిధ పార్టీ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీకాంత చారికి నివాళు లర్పించిన కార్పొరేటర్



**బాలాపూర్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** మలిదశ ఉద్యమకారుడు, తొలి అమరుడు శ్రీకాంత చారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కార్పొరేటర్ పసునూరి భిక్షపతి చారి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాంత చారి తన ప్రాణాలను లెక్క చేయకుండా తెలంగాణ కోసం ప్రాణ త్యాగాన్ని చేసిన మహనీయుడు అని అన్నారు. తెలంగాణ ఉద్యమంలో విశ్వకర్మీయులు ముందుండి కొట్లాడారని అలాంటి విశ్వకర్మలను అనంతర ప్రభుత్వాలు విస్మరించాయనీ అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం విశ్వకర్మలకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటుచేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ నాయకులు కలకొండ శ్రీనివాస్ చారి, మురుపొజు శివకుమార్, సిర్ల హిల్స్ కాలనీ అధ్యక్షులు రుద్ర వెంకటేష్, డా వెంకటేష్, మోహన్, ఆంజనేయులు గౌడ్, అందే సత్తయ్య, శ్రీనివాస్ సాగర్, సంపట్ల అనీల్ తదితరులు పాల్గొన్నారు.


## ప్రభుత్వ పథకాలపై కళాకారుల ఆట పాట

### వివిధ గ్రామాల్లో అవగాహన కల్పిస్తున్న కళాకారులు



**మద్దూర్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** ప్రభుత్వ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారుల ఆటపాట ప్రభుత్వ సంక్షేమ పథకాలపై తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ఆరు గ్యారంటీ ల గురించి ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించారు. జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశానుసారం డిపిఆర్ఓ రషీద్ ఆధ్వర్యంలో సాంస్కృతిక సారథి కళాకారులు మంగళవారం మద్దూరు మండలంలోని మోమినాపూర్ రేణివట్ల యాదవరావుపల్లి గ్రామాలలో ప్రభుత్వ పథకాలపై ప్రజలకు ఆటపాటల ద్వారా అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో సాంస్కృతిక సారథి కళాకారులు రవిశంకర్ కిరణ్ నరసింహ బాలయ్య లక్ష్మి అరుణ జ్యోతి సుగుణ ఆయా గ్రామాల పంచాయతీ సెక్రటరీలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ తో నెమలి మృతి..!



**అంబర్ పేట్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** విద్యుత్ షాక్ కు గురై జాతీయ పక్షి నెమలి మృతి చెందినది. బాగ్ అంబర్ పేట్ డి డి కాలనీలోని హోటల్ మేనేజ్మెంట్ కళాశాల గోడను ఆనుకుని ఉన్న విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ పక్కన ఉన్న ఫుట్ పాత్ పై మంగళవారం ఉదయం ఓ నెమలి మృతి చెంది పడి ఉంది. ఈ విషయాన్ని గమనించిన స్థానికులు అంబర్ పేట పోలీసులకు అటవీశాఖ సిబ్బందికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకుని చనిపోయిన నెమలిని అటవీశాఖ సిబ్బందికి అప్పగించారు. విద్యుత్ షాక్ కు గురై నెమలి మృతి చెంది ఉండవచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.

# తెలంగాణ గుండెల్లో శ్రీకాంతాచారికి శాశ్వత స్థానం

### నివాళులర్పించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**ఏటూరు నాగారం, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు ధనసరి అనసూయ సీతక్క ఆదేశాను సారంగా ములుగు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం ఉద్యమ నేత, అమరవీరుడు శ్రీకాంత చారి వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలవేసి, ఘన నివాళులర్పించారు. మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిటమట రఘు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమకారుల పై అరెస్టులను చూసి శ్రీకాంత చారి తట్టుకోలేక భాఉద్వేగంతో కట్టలు తెంచుకున్న ఆగ్రహంతో తన చావుతో నైనా చలనం తీసుకురావాలని కోరుతూ ఆత్మాహుతికి యత్నించాడని 2009 నవంబరు 29న హైదరాబాద్‌లోని ఎల్బీనగర్ చౌరస్తాలో కేసీఆర్ అరెస్టుకు నిరసనగా జరిగిన ధర్నాలో ఒంటిమీద పెట్రోల్ పోసుకుని నిప్పంటించుకున్నాడని ఉద్యమజ్వాలను రగిల్చి అగ్నికి ఆహుతి అవుతూ జై తెలంగాణ అంటూ నినదించాడు.నీవైనా న్యాయం చేయమంటూ అంబేద్కర్ విగ్రహాన్ని వేడుకున్నాడని,కాలిన గాయాలతో కామినేని, యశోద, ఉస్మానియాతో పాటు చివరకు అపోలో ఆస్పత్రిలో చికిత్స పొందుతూ డిసెంబర్ 3, 2009 న తుదిశ్వాస విడిచాడని,ఐదు రోజుల పాటు మత్యువుతో పోరాడుతూ తెలంగాణ స్మరణ చేశాడని రఘు కొనియాడాడూ అంతేకాకుండా బతికితే తెలంగాణ కోసం మళ్లీ చావడానికైనా సిద్ధమన్నాడని తెలంగాణ బిడ్డ ఎగిసే మంటల్లో బూడిదవుతుంటే టీవీల్లో చూసిన నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల గుండెలు రగిలాయి. ప్రతి ఒక్కరూ ఉద్యమానికి ఉద్యుక్తులయ్యేలా శ్రీకాంతచారి ఉద్యమజ్వాల రగిలించాడు. ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రాణత్యాగం చేసి అమరుడైన శ్రీకాంతచారి తెలంగాణ ప్రజలందరి



గుండెల్లో నిలిచి పోయాడని జోహార్ శ్రీకాంత చారి అంటూ ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇర్సవడ్ల వెంకన్న, జిల్లా ఉపాధ్యక్షులు ఎండీ ఖలీల్ ఖాన్, జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మన్ చెన్నూరి బాలరాజు, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు, మండల ప్రధాన కార్యదర్శి వావిలాల ఎల్లయ్య, మండల ఉపాధ్యక్షులు ఎండీ రియాజ్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి ఎండి గౌస్ పాషా, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గద్దల నవీన్, శివాలయ ఆలయ కమిటీ చైర్మన్ మదూరి ప్రసాద్,టౌన్ యూత్ వర్కింగ్ ప్రెసిడెంట్ కర్ల తరుణ్, టౌన్ బీసీ సెల్ అధ్యక్షులు వలస తిరుపతి, టౌన్ బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఇరవేణి రాంలాల్, మాజీ టౌన్ అధ్యక్షులు తాళ్లపెల్లి నరేందర్, ఫరూక్, ఇర్సవడ్ల కిరణ్,మాజీ వార్డ్ మెంబెర్ కే. రంజిత్, గద్దం మహేష్, నగవత్ కిరణ్,పెద్ది రాజబాబు, భరత్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఏడాది పాలనతో ప్రజలు సంతృప్తి



### పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి

**పెబ్బేరు, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా సబ్బండ వర్గాల ప్రజలు సంతోషంగా ఉన్నారని రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు తమకు అందుతున్నాయన్న సంతోషాన్ని ప్రజలు వ్యక్తం చేస్తున్నారని పెబ్బేరు మార్కెట్ చైర్మన్ ప్రమోదిని రెడ్డి,వైస్ చైర్మన్ ఎద్దుల విజయవర్ధన్ రెడ్డి,జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడ్ అన్నారు.కాంగ్రెస్ ప్రజా పాలన ఏర్పడి ఏడాది పూర్తయిన సందర్భంగా మంగళవారం పెబ్బేరు మార్కెట్ కమిటీ కార్యాలయం ఆవరణలో పెబ్బేరు మండల కాంగ్రెస్ నాయకులు రైతులను సన్మానించి సంబరాలు జరుపుకున్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు ప్రజలతో మమేకమై ఈ సంబరాల్లో పాల్గొనడం అభినందనీయమన్నారు. 500 కు గ్యాస్ సిలిండర్ వస్తుందా, బస్సుల్లో ఉచితంగా ప్రయాణం చేస్తున్నారా, 200 యూనిట్ల లోపు వినియోగించుకున్న లబ్ధిదారులకు గృహ జ్యోతి వస్తుందా,కులగణన సక్రమంగా జరుగుతుందా అని ప్రజలను తాము అడిగితే సంతోషం వ్యక్తం చేస్తున్నారని,రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలన్నీ తాము తమకు సకాలంలో అందుతున్నాయని,ఆనందంగా చెప్పడంపై రాష్ట్ర ప్రభుత్వ చిత్తశుద్ధికి ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బూరమోని రాములు యాదవ్, దయాకర్ రెడ్డి,యుగేందర్ రెడ్డి, గంధం రాజశేఖర్, గంధం రంజిత్ కుమార్, బీరం రాజశేఖర్ రెడ్డి, నరసింహనాయుడు, శివ సాయి, రవీందర్ నాయుడు, దారపోగు వెంకటేష్, చంటి, కౌన్సిలర్ అక్కమ్మ, భారతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే కుటుంబంలో సంతోషాలు

- మానవాళికి శాశ్వతమైన ఆనందాన్ని కలిగించేది బ్రహ్మ విద్య
- పెరవలిలో ప్రారంభమైన తితిదే ధార్మిక ప్రచారం

**మద్దికెర మండలం/పెరవలి, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** దుఃఖానికి కారణం అవిద్య అని, ఆ అవిద్యను దూరం చేసి, శాశ్వతమైన ఆనందాన్ని కలిగించేది బ్రహ్మ విద్య అని, అటువంటి బ్రహ్మ విద్య సాంప్రదాయానికి మూలం భారతదేశమని, ఇటువంటి చరిత్ర కలిగిన ఈ దేశంలో పుట్టడం మన పూర్వజన్మ సుకృతమని తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో మద్దికెర మండలం, పెరవలి గ్రామంలో వెలసిన సుప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీ రంగనాథ స్వామి దేవస్థానం నందు నాలుగు రోజుల ధార్మిక కార్యక్రమాల సందర్భంగా వారు ప్రారంబోపన్యాసం చేశారు. తదనంతరం డాక్టర్ ఎస్. దేవి దయానంద సింగ్ చేసిన ధార్మిక ప్రవచనం భక్తులను ఎంతగానో అలరించినది. తదనంతరం




భజన మండలి అధ్యక్షులు, మాజీ సర్పంచ్ వెంకట రామ వర్మ ఆధ్వర్యంలో భజన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్యనిర్వహణాధికారి రబ్బా వీరయ్య, ప్రధానార్చకులు కొమందూరి రంగనాథా చార్యులు, స్థానిక భక్త బృందం సభ్యులు పారా రామచంద్ర ప్రసాద్, పురుషోత్తమ చౌదరి, ధర్మ ప్రసార ప్రముఖ్ డి.హనుమంతరావు రామలింగారెడ్డి, సీతారాం రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పటాన్ చెరులో బిజెపి బైక్ ర్యాలీ

**అమీన్ పూర్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క సంవత్సరం వైఫల్యాలను ఎండగడుతూ ఈర్ల రాజు ముదిరాజ్ ఆధ్వర్యంలో అమీన్ పూర్ మండలంలో బిజెపి బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి, రాష్ట్ర నాయకులు ఆదెలి రవీందర్, ఎడ్ల రమేష్, అందూరు నర్సింగరావు, మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఆరు గ్యారంటీల పేరుతో ఎన్నో అబద్ధాలను ప్రచారం చేసి నేడు అధికారంలోకి వచ్చాక వాటిని తుంగలో తొక్కి అన్ని వర్గాలను మోసం చేసిందని అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ప్రతి గ్రామంలో ప్రజలకు వివరించడం కోసమే బీజేపీ బైక్ ర్యాలీ, బహిరంగ సభలకు శ్రీకారం చుట్టింది అన్నారు. ఈ కార్యక్రమంలో అమీన్ పూర్ మండల ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీకాంత్, మండల సెక్రెటరీ నల్లగొని రాజ్ కుమార్, శ్రీధర్ రెడ్డి, జయ బాలరాజ్, మండల యువమోర్చా అధ్యక్షులు వెంకటేష్, మండల



యువమోర్చా ప్రధాన కార్యదర్శి ఈర్ల లీఖిల్ ముదిరాజ్, మండల కిసాన్ మోర్చా అధ్యక్షులు ఆంజనేయులు, మండల బీసీ మోర్చా అధ్యక్షులు బాల మురళి కృష్ణ గౌడ్ భూత్ అధ్యక్షులు రాములు, నాగేంద్రబాబు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# దివ్యాంగుల వికాసానికి భవిత కేంద్రం కృషి

### ప్రొద్దుటూరు ఎంఈఓ సావిత్రమ్మ

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** దివ్యాంగుల చిన్నారుల వికాసానికి భవితా కేంద్రం కృషి చేస్తోందని ఎంఈఓ సావిత్రమ్మ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా మండల పరిధిలోని గోపవరం పంచాయతీలోని హౌసింగ్ బోర్డు కాలనీలో వున్న భవిత కేంద్రము నందు మంగళవారం దివ్యాంగుల దినోత్సవము ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులు గా ఎంపిడివో సూర్యనారాయణ రెడ్డి, ఎంఈఓ సావిత్రమ్మ హాజరయ్యారు. ముందుగా ఎంపిడివో సూర్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ భవితా కేంద్రానికి ఏవైనా సదుపాయాలు అవసరమైతే తన దృష్టికి తీసికొని రావాలని తెలిపారు. అనంతరం ఎంఈఓ సావిత్రమ్మ మాట్లాడుతూ దివ్యాంగుల వికాసానికి భవితా కేంద్రం సరైన వేదిక అని, అలాంటి చిన్నారులను భవితా కేంద్రానికి పంపాలని తెలిపారు. అనంతరం




పిల్లలకు ఆటల పోటీలు నిర్వహించి, బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో దాతలు, ఏపిహెచ్ బి కాలనీ టీచర్స్, ఐఆర్పీలు, సిఆర్పీలు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య కార్మికులకు వైద్య శిబిరం



**ఉప్పల్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం ఏడాది కాలం పూర్తి చేసుకున్న నేపథ్యంలో డిసెంబర్ 1 నుంచి 9 వరకు నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రజా విజయోత్సవాల సందర్భంగా మంగళవారం సర్కిల్ పరిధిలోని పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంప్ ను ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ఆంజనేయులు ప్రారంభించారు. ఉప్పల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వద్ద నిర్వహించిన హెల్త్ క్యాంప్ లో మాట్లాడుతూ పారిశుద్ధ్య కార్మికులు తన ప్రాణాలను పణంగా పెట్టి మనం పరిశుభ్ర వాతావరణంలో ఉండేలా శ్రమిస్తున్నారని పేర్కొన్నారు. వారి శ్రమను వెలకట్టలేమని, వారు ఆయురారోగ్యాలతో ఉంటేనే మనం ఆరోగ్యంగా ఉండగలుగుతామని పేర్కొన్నారు. అందుకే సర్కిల్ పరిధిలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులందరికీ వైద్య పరీక్షలు చేయించినట్లు వెల్లడించారు. ఉప్పల్ సర్కిల్ పారిశుద్ధ్య సిబ్బంది అధికారులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లు సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై పాఠశాల విద్యార్థుల ర్యాలీ




**తూప్రాన్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** జాతీయ రహదారులపై వాహనాలను జాగ్రత్తగా నడుపాలి. ప్రాణాలను కాపాడుకోవాలి, కుటుంబాలను కాపాడుకోవాలి, వేగం కన్నా ప్రాణం మిన్న అనే నినాదంతో తూప్రాన్ మున్సిపల్ లోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు, శ్రీ చైతన్య స్కూల్, విద్యార్థిని విద్యార్థుల బృందాలు రహదారి పొడుగునా ప్ల కార్డ్స్ పట్టుకొని ర్యాలీ నిర్వహించారు. కుటుంబంలోని ఒక వ్యక్తిని కోల్పోతే ఆ కుటుంబానికి కలిగే ఇబ్బందులు అంతా ఇంత కాదని కుటుంబం రోడ్డున పడుతుందని ప్లా కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. వాహనదారులు మద్యం సేవించి వాహనాలు నడపరాదని, సీటు బెల్టు, హెల్మెట్ పెట్టుకొని వాహనాలు నడపాలని, ట్రాఫిక్ రూల్స్ తప్పక పాటించాలని స్లొగన్స్ ఇచ్చారు. జాతీయ రహదారులపై వాహనాలకు ఇబ్బంది కలగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చిన్నారులు ర్యాలీనీ నిర్వహించారు.

## స్వాములకు రాఘవేంద్ర కాలనీలో బిక్ష



**ఉప్పల్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** చిలుకా నగర్ డివిజన్ శ్రీ రాఘవేంద్ర నగర్ కాలనీలోని శ్రీ విజయ గణపతి దేవాలయంలో డిసెంబర్ 2 తారీకు నుండి 21వ తారీకు వరకు 21 రోజులు అయ్యప్ప స్వాములకు నిత్య అన్న సంతర్పణ( బిక్ష) కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అయ్యప్ప స్వాముల బృందం తెలియజేసింది. మంగళవారం వంద మంది స్వాములకు అన్నసంతర్పణ జరిగినట్లు వారు తెలియజేశారు. ఈ అన్న సంతర్పణ కార్యక్రమం మధ్యాహ్నం 12 గంటల 30 నిమిషాల నుండి, 2 గంటల 30 నిమిషాల వరకు కొనసాగుతుంది. ఈ అన్న సంతర్పణ కేవలం అయ్యప్ప స్వాములకు మాత్రమేనని వారు ఒక ప్రకటనలో సూచించారు. ఈ అన్నసంతర్పణ కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగుటకు అయ్యప్ప స్వాములు పాల్గొని ఈ అన్న సంతర్పణ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని స్వాములు కోరారు. అదేవిధంగా ఎవరైనా అన్న సంతర్పణ చేయాలనుకున్న భక్తులు ప్రత్యేకంగా పాల్గొనుటకు అవకాశం కల్పిస్తామని చెప్పారు. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోపరుచుకొని, అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని నిర్వాహకులు కోరారు.

## ఎల్లమ్మ దేవాలయంలో విగ్రహం ఏర్పాటుకు విరాళం



**చిలుకానగర్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** చిల్కానగర్ డివిజన్ కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ బన్నాల గీత చిల్కానగర్ చౌరస్తాలో నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయానికి ఆలయ కమిటీ సభ్యుల అభ్యర్థన మేరకు ఎల్లమ్మ విగ్రహం ఏర్పాటుకు విరాళాన్ని అందజేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ గీత మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన ఎల్లమ్మ దేవాలయానికి విగ్రహాన్ని ఇవ్వడం అందరికీ దొరికే మహాభాగ్యం కాదని ఈ అవకాశాన్ని ఆ అమ్మవారు నాకు కల్పించినందుకు ఎంతో అదృష్టంగా భావిస్తున్నాను. ఆలయ నిర్మాణంలో భాగంగా ఎటువంటి సహాయ సహకారాల కైనా ముందుంటానని ఆలయ కమిటీ సభ్యులకు తెలుపుతూ ఈనెల 5,6,7,8 తేదీల్లో విగ్రహ ప్రతిష్ట మహోత్సవానికి ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఆహ్వానించి విగ్రహ ప్రతిష్ట వైభవంగా జరుపుతామని తెలిపారు. కార్యక్రమానికి ఆలయ కమిటీ సభ్యులు చిలుకానగర్ డివిజన్ ప్రజలందరి సమక్షంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.

# నమ్మించి మోసం చేసిన సబితా రెడ్డి

## మహేశ్వరం నియోజకవర్గం అభివృద్ధి, హామీలపై బిజెపి చార్జిషీట్ విడుదల



**తుక్కుగూడ, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇన్చార్జి అందెల శ్రీరాములు యాదవ్ అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాది పాలన వైఫల్యాలపై మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో తుక్కుగూడలో విలేకరుల సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధికార ప్రతినిధులు గంగాపురం వెంకట్ రెడ్డి, సునీత రెడ్డి, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు యాదవ్ హాజరయ్యారు. ఆరు గ్యారెంటీల పేరున మోసంపై చార్జిసీట్ ను విడుదల చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జ్ శ్రీరాములు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను వంద రోజుల్లో అమలు చేస్తామని చెప్పిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరకాలం గడిచిన హామీలు అమలుపరచడం లేదన్నారు. ఎన్నో హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క హామీని నెరవేర్చకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని లేనియెడల భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని అలాగే ప్రజల తరఫున పోరాడుతామని హెచ్చరించారు. నియోజకవర్గ ఎమ్మెల్యే సబితా రెడ్డిపై శ్రీరాములు చార్జిషీట్ ను విడుదల చేశారు. ఎలక్షన్ల ముందు హడావిడిగా వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు చేశారని, దొంగ జీవోల ద్వారా గ్రీన్ జోన్ ,ఓపెన్ జోన్ ఎత్తివేస్తామని కాలనీవాసులను నమ్మించి ఓట్లు దండుకున్నారని గుర్తు చేశారు. కుల సంఘాలకు అన్ని మండలాలలో అన్ని మున్సిపాలిటీలో స్థలాలు ఇస్తానని, ఆత్మగౌరవ భవనాలు నిర్మిస్తామని శంకుస్థాపనలు చేసి నమ్మించి మోసం చేశారని అన్నారు. ఎన్నికల ముందు మహేశ్వరం నియోజకవర్గానికి సబితా రెడ్డి ఇచ్చిన హామీలు అన్నిటిని వెంటనే పూర్తిచేయాలని లేనిపక్షంలో ఎక్కడికక్కడ భారతీయ జనతా పార్టీ ప్రశ్నిస్తూనే ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కడారి జంగయ్య యాదవ్, శంకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు మిద్దె సుదర్శన్ రెడ్డి, పిట్ట ఉపేందర్ రెడ్డి, చేవెళ్ల పార్లమెంట్ కో-కన్వీనర్ అనంతయ్య గౌడ్, తుక్కుగూడ మున్సిపల్ చైర్మన్ బరిగల హేమలత రాజు గౌడ్, ఆర్కే పురం కార్పొరేటర్ రాధా ధీరజ్ రెడ్డి, అసెంబ్లీ కో-కన్వీనర్ సంతోష్, మున్సిపాలిటీ అధ్యక్షులు రచ్చ లక్ష్మణ్, మండల అధ్యక్షులు మాధవచారి, కౌన్సిలర్లు, తదితరులు పాల్గొన్నారు.

## అడవి బిడ్డల కోసం.. ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేయండి

### కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేసిన ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి



**న్యూఢిల్లీ, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** నంద్యాల జిల్లా నల్లమల అరణ్యంలోని శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలో ఉన్న చెంచు గూడెంలలో గిరిజన అడవి బిడ్డల కోసం ఏకలవ్య పాఠశాలలు ఏర్పాటు చేసి వారి చదువులను ప్రోత్సహించాలని కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిని నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి కోరారు. మంగళవారం ఢిల్లీలోని కేంద్ర గిరిజన వ్యవహారాల శాఖ మంత్రి కార్యాలయంలో కేంద్ర గిరిజన శాఖ మంత్రిని లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డా.బైరెడ్డి శబరి కలిసారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీశైలం, నందికొట్కూరు నియోజకవర్గాలలో ఏకలవ్య పాఠశాలలను ఏర్పాటు చేయాలని కోరుతూ ఆయనకు వినతి పత్రాన్ని అందజేశారు. ఏకలవ్య పాఠశాలలు గిరిజన ప్రాంతాల్లో ఉన్న పిల్లలకు నాణ్యమైన విద్యను అందించడానికి ప్రవేశపెట్టారని, గిరిజన బిడ్డల విద్య, జీవన నైపుణ్యాల అభివృద్ధి పై ఏకలవ్య పాఠశాలలు దృష్టి సారిస్తాయన్నారు.

## శ్రీకాంతాచారి వర్ధంతి సందర్భంగా విశ్వకర్మల నివాళులు



**రామంతాపూర్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** విశ్వకర్మ వృత్తిదారుల సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రామంతపూర్ లో తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంత్ చారి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ వృత్తిదారుల సంఘం సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాళ్ల బండి కుమార్ స్వామి, రాష్ట్ర నాయకులు గుంటోజు భీష్మ చారి మాట్లాడుతూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో కీలక పాత్ర వహించిన కాసోజు శ్రీకాంతా చారి త్యాగం మరువలేనిదని, 2009 నవంబర్ 29 న ఆనాటి టిఆర్ ఎస్ పార్టీ అధినేత కెసిఆర్ ఆమరణ దీక్ష దీవస్ కార్యక్రమం చేపట్టారు. ఆ దీక్ష కార్యక్రమం బగ్నం చేయడం తో అవన్నీ చూసి చలించిన శ్రీకాంతా చారి ఈ ఉద్యమం ఆగితే తెలంగాణ వస్తదో రాదో అని ప్రాణ త్యాగానికి సిద్దపడి ఎల్ బి నగర్ చౌరస్తాలో అంబేద్కర్ బొమ్మ వద్ద పెట్రోల్ పోసుకొని మంటల్లో ప్రాణత్యాగానికి సిద్ధ పడి శ్రీకాంతా చారి అమరుడై తెలంగాణ మలిదశ ఉద్యమంలో చిరస్థాయిగా నిలిచిపోయారు అన్నారు. ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను చేయడమే కాకుండా ఆ విద్యార్థి నాయుకుడు పేరును తెలంగాణ లో ఒక యూనివర్సిటీకి పెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వకర్మ సంఘం రామంతపూర్ కేన్ చారి రవీందర్ చారి, అశోక్ చారి, మల్లేశం చారి, ప్రజావాణి స్వచ్ఛంద సంస్థ నాయకులు ఎర్రం శ్రీనివాస్, ఆటో సంఘం నాయకులు బి.రాములు, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు పరికరాలు అందజేసిన ఎమ్మెల్యే




**పటాన్ చెరు, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం, ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా పటాన్చెరు డివిజన్ పరిధిలోని జిహెచ్ఎంసి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో పటాన్చెరు సర్కిల్ పరిధిలోని మూడు డివిజన్లకు సంబంధించిన 225 మంది దివ్యాంగులకు 17 లక్షల 97 వేల రూపాయలతో కొనుగోలు చేసిన వినికిడి యంత్రాలు, వీల్ చైర్లు, చేతి కర్రలు, ట్రై సైకిళ్లను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే జిఎంఆర్ అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శారీరక లోపాలను అధిగమించి నేడు దివ్యాంగుల సైతం అన్ని రంగాల్లో దూసుకొని వెళ్తున్నారని తెలిపారు. ఆత్మవిశ్వాసానికి ప్రతీక దివ్యాంగులని అన్నారు. నియోజకవర్గంలోని దివ్యాంగుల సంక్షేమానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని తెలిపారు. గతంలో 400 మంది దివ్యాంగులకు నాలుగు కోట్ల రూపాయల సొంత నిధులతో ద్విచక్ర వాహనాలను అందించామని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, సింధు రెడ్డి, పుష్ప, జిహెచ్ఎంసి డిప్యూటీ కమిషనర్ సురేష్, సిఐ వినాయక్ రెడ్డి, అఫ్జల్, తదితరులు పాల్గొన్నారు.

## బద్ది పోచమ్మ ఆలయంలో భక్తుల సందడి



**వేములవాడ, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** వేములవాడ రాజన్న ఆలయానికి అనుబంధ దేవాలయమైన శ్రీ బద్ది పోచమ్మ అమ్మవారి ఆలయానికి మంగళవారం అమ్మవారికి ఇష్టమైన రోజు కావడంతో భక్తులు కుటుంబ సమేతంగా బోనాల మొక్కులు చెల్లించుకునేందుకు అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయంతోపాటు పరిసరప్రాంతాలు భక్తులతో కిటకిటలాడాయి. అమ్మవారికి ఇష్టమైన పసుపు కుంకుమలను, బోనాల నైవేద్యాలను సమర్పించుకొని సేవలో తరించారు.తమ పిల్లపాపలను కుటుంబాన్ని చల్లగా చూడు తల్లి అంటూ అమ్మవారిని భక్తులు వేడుకున్నారు.

# ఇల్లందులో ప్రజా పాలన విజయో త్సవ ర్యాలీ




### హాజరైన ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య

ఇల్లందు, డిసెంబర్ 3 (నిఘా న్యూస్): తెలంగాణ రాష్ట్రాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం రేసింగ్ ఆఫ్ తెలంగాణగా సంవత్సర కాలంలోనే నిలబెట్టిన సందర్భంగా ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహించేందుకు ప్రభుత్వం దిశా నిర్దేశం చేసింది. అందులో భాగంగా పురపాలక సంఘం ఆధ్వర్యంలో భారీ విజయోత్సవ ర్యాలీ జగదాంబ సెంటర్ నుండి మున్సిపల్ కార్యాలయం వరకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. అనంతరం మున్సిపల్ ఆఫీస్ నందు పి పి కిట్లు హెల్త్ చెకప్ కార్యక్రమాన్ని కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు కార్మికులకు అందజేశారు. అనంతరం ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ వంటల ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటై సంవత్సర కాలం కావస్తున్నందున రాష్ట్రమంతట పండుగలా నిర్వహించేందుకు ప్రజాపాలన విజయోత్సవాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అన్ని ఒక్కొకటిగా నెరవేరుస్తున్నామని ప్రజలకు గుర్తు చేశారు. అతి త్వరలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చేందుకు కసరత్తు మొదలైందని తెలిపారు. ప్రజా పాలనలో భాగంగా మనమందరం పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించి పర్యావరణాన్ని కాపాడాలని కోరారు. పారిశుధ్య కార్మికులకు అతి త్వరలో ఏరియల్స్ చెల్లిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు మున్సిపల్ కమిషనర్ సి.హెచ్ శ్రీకాంత్, మేనేజర్ అంకు షావలి, విజయోత్సవాల ఇంచార్జ్ స్వరూప, మాజీ మున్సిపల్ చైర్మన్ అనసూర్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియల్, మున్సిపల్ కౌన్సిలర్లు వారా రవి, కటకం పద్మావతి, కొక్కు నాగేశ్వరరావు, సయ్యద్ ఆజం, గిన్నారపు రజిత, అంకె పాక నవీన్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మడుగు సాంబమూర్తి, బంకు శీను, బోళ్ల సూర్యం, మండల రాము, గోచికొండ శ్రీదేవి, మహిళా అధ్యక్షులు స్వరూప, ఏవో శ్రీనివాస్ రెడ్డి, శానిటరీ ఇన్స్పెక్టర్లు, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది, మెప్మా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఉర్దూ ఉపాధ్యాయులను నియమించాలని వినతి



**ప్రొద్దుటూరు, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** ఖాదరాబాద్ ఉర్దూ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయులను నియమించాలని ఎంపీజే రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీం, పట్టణ అధ్యక్షుడు హుస్సేన్ బాషా కోరారు. మంగళవారం వారు ఈ విషయమై మండల విద్యాశాఖ అధికారులు సావిత్రమ్మ, శోభారాణికి వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ మండలంలోని ఖాదరాబాద్ ఉర్దూ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో ఉర్దూ ఉపాధ్యాయులను నియమించాలని కోరారు. ఖాదర్ బాద్ ఉర్దూ పాఠశాలలో 90 మంది విద్యార్థులు ఉన్నారు. ఒకటి నుండి 8వ తరగతి వరకు చదువుతున్నారని, గతంలో పాఠశాలలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉండేవారని, వీరిలో ఒకరు జూన్ నెలలో రిటైర్ అయ్యారని, ప్రస్తుతం ఇప్పుడు ఒకరిని డిప్యూటేషన్ మీద నియమించారని, 90 మంది విద్యార్థులకు బోధించడానికి కనీసం ఐదు మంది ఉపాధ్యాయులు అవసరం ఉపాధ్యాయులు తక్కువ ఉండటం వల్ల పిల్లలకు సరైన విద్య అందించలేక పోతున్నారని, దీంతో పిల్లల చదువులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని వివరించారు. ఉర్దూ భాషకు తోడ్పాటు అందించి తక్షణమే పాఠశాలలో ఇద్దరు ఉపాధ్యాయులను నియమించి సరియైన న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి రఫీ, మీడియా కార్యదర్శి అస్లాం, ముక్తియార్ పాల్గొన్నారు.

# నేటి నుండి రైల్వే గుర్తింపు సంఘం ఎన్నికలు

- పోటీలో ఆరు గుర్తింపు యూనియన్లు
- మజ్దూర్ యూనియన్ లోకి జోరుగా నేతల వలసలు



**వరంగల్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** దక్షిణ మధ్య రైల్వే లో గుర్తింపు సంఘాల ఎన్నికలు నేటి నుంచి మూడు రోజుల పాటు ఎన్నికలు జరుగనున్నాయి. అందుకు తగిన ఏర్పాట్లను అధికారులు చేస్తున్నారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసేందుకు ఆరు గుర్తింపు పొందిన రైల్వే కార్మిక సంఘాలు తమ అభ్యర్థులను రంగంలోకి దింపుతుంది. ఇదిలా ఉండగా గత ఎన్నికల్లో విజయ దండోరా మోగించిన ఏఐఆర్ఎఫ్ అనుబంధ సంస్థ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ప్రచారంలో దూసుకు పోతుందనే చెప్పాలి. జోన్ లోని కీలకమైన సికిందరాబాద్ డివిజన్ లోని కీలక బ్రాంచీలు, సికిందరాబాద్ తో పాటు హైదరాబాద్, విజయవాడ, గుంటూరు, నాందేడ్, గుంతకల్ డివిజన్లలోని ఎక్కువ సంఖ్యలో బ్రాంచ్లను కైవసం చేసుకోవడానికి ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా ఇతర సంఘాల నాయకులు డివిజన్ సెక్రెటరీ పిల్లలమర్రి. రవీందర్ సంప్రదింపులు జరిపి ఎర్రజెండా గూటికి తీసుకురావడంలో కీలకంగా మారారు. పెద్ద సంఖ్యలో ఇతర సంఘాల నాయకులు సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ లోకి తరలి వస్తుండటంతో ఈ గుర్తింపు సంఘం ఎన్నికల్లో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ విజయం నల్లేరు మీద నడకే అన్నట్లు కనిపిస్తుంది. సంఘ్ నాయకులు కూడా విజయం కోసం తీవ్రంగా శ్రమిస్తున్నప్పటికీ ఆ యూనియన్ కు సంబంధించిన కీలక నాయకులు గత కొంతకాలంగా మజ్దూర్ యూనియన్ లోకి చేరుతుండడంతో వారిలో ఆందోళనలు మొదలయ్యాయి. ఎలాగైన గెలవాలని కృతనిశ్చయంతో కార్మికుల వద్దకు వస్తున్నప్పటికీ ప్రచారంలో సంఘ్ నాయకులు కార్మికుల ఆధరాభిమానాలు రాబట్టుకోవడంలో వెనుకబడి ఉన్నారనే ప్రచారం కార్మిక వర్గాల్లో జోరుగా సాగుతుంది. ఇతర గుర్తింపు సంఘాలైన డి ఎం ఆర్ కె, ఆర్ ఎం యు, ఏ ఐ ఆర్ టి యు లు తమ మనగడ కొరకు తీవ్రంగా కృషి చేస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ అయిన సంఘ నాయకులు విపరీతంగా చేస్తున్నారు. దేశంలోని అన్ని జోన్లలో బలంగా ఉన్న ఏఐఆర్ఎఫ్ అనుబంధ సంస్థ అయిన సౌత్ సెంట్రల్ రైల్వే స్వాతంత్రానికి ముందు ఉంచి కార్మికుల హక్కుల కొరకు పోరాడుతుంది. ఎస్ సి ఆర్ ఎం యు పోరాటాలకు ఆకర్షితులై రైల్వేలో పని చేస్తున్న కార్మికులతో పాటు ఇటీవలే ఉద్యోగాలు పొందిన కార్మికులు తమ మద్దతును ఎర్రజెండాకే తెలుపుతున్నట్టు రైల్వే కార్మిక సంఘాల సమాచారం. సికింద్రాబాద్ డివిజన్ సెక్రెటరీ పి.రవీందర్ మాట్లాడుతూ రైల్వే కార్మికుల కోసం శతాబ్దానికి పైగా ఎర్రజెండా పోరాటాలు చేస్తుంది. సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ ను ఆదరించి, ఈ ఎన్నికల్లో అఖండ విజయాన్ని అందించాలని రైల్వే కార్మిక వర్గాలను కోరారు. కార్మికులకు అండగా ఎర్రజెండ వంద ఏళ్లకు పైగా పోరాడుతుంది. అలుపెరుగని పోరాటాలతో విజయాలు సాధించి రైల్వే కార్మికుల గుండెల్లో నిలిచిపోయిన ఎర్రజెండా. పాత పెన్షన్ విధానం అమలు అయ్యే వరకు మాజ్దూర్ యూనియన్ పోరాటం ఆగదు. కార్మికులపై ఒత్తిడి తగ్గించేందుకు పోరాడుదాం.రైల్వే లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసి తద్వారా కార్మికులపై పడుతున్న అధిక పని భారాన్ని తగ్గించాలి. కార్మికుల పోస్టులో సరెండర్ కాకుండా కాపాడుకుందాం. ట్రాక్ మెయింటైనర్స్ అందరికీ ఎనిమిది గంటల పని విధానాన్ని ఏర్పాటు చేయాలి. కార్మికుల కోసం ఎల్డీసీఈ జిడిసిఈల కోటాను పెంచి విధిగా నియామక ప్రక్రియ చేపట్టాలి. కార్మికుల తల్లిదండ్రులందరికీ మెడికల్ ఫెసిలిటీస్ కల్పించటంతో పాటు ప్రివిలేజ్ పాసులు ఇవ్వాలి. లోకో పైలట్లు, ఎస్ అండ్ టీ, టిఆర్డీ, పాయింట్స్ మెన్, ఇంజనీరింగ్, ఆర్టిజెన్సులకు సేఫ్టీ రిస్క్ హార్ట్ షిప్ అలవెన్స్ పెంచాలి. ప్రతి ఉద్యోగికి రావాల్సిన నాలుగు గ్యారెంటీ ప్రమోషన్ల కోసం పోరాడుదాం. 8వ వేతన సంఘం ఏర్పాటు చేసి అన్నీ రకాల రైల్వే ఉద్యోగులకు జీత భత్యాలు, అలవెన్సులు పెంచాలి.

## కళ్యాణ లక్ష్మి జంటలకు.. కాంగ్రెస్ పార్టీ తులం బంగారం బాకీ

### కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో ఎమ్మెల్యే సబితా రెడ్డి



**పహాడీషరీఫ్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** ఆడపిల్ల పెళ్లి చేసిన తల్లిదండ్రుల అందరికీ కాంగ్రెస్ పార్టీ తులం బంగారం బాకీ అని మహేశ్వరం ఎమ్మెల్యే సబితా రెడ్డి అన్నారు. పహాడీషరీఫ్ లో చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మొత్తం 230 చెక్కులు షాది ముబారక్ 201, కళ్యాణ లక్ష్మి 30 చెక్కులు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పరిపాలన వచ్చి సంవత్సరం గడుస్తున్న ప్రజలకు ఇచ్చిన మాట ఏడ వేసిన గొంగడి ఆడనే ఉందని ఆడపిల్ల పెళ్లి చేసిన ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ ప్రభుత్వం తులం బంగారం బాకీ ఉందని సబితా రెడ్డి తెలిపారు. కళ్యాణ లక్ష్మి ఇచ్చిన మహిళలందరికీ సీఎం రేవంత్ రెడ్డి తులం బంగారం బాకీ ఉన్నారన్నారు. ఎట్టి పరిస్థితిలోనూ తులం బంగారం ఇవ్వాల్సిందే అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఇందిరా దేవి, చైర్మన్ అబ్దుల్లా సాది, కౌన్సిలర్లు షేక్ అఫ్జల్, పల్లపు శంకర్,కో ఆప్షన్ మెంబర్ సూరెడ్డి కృష్ణారెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ షర్ఫుద్దీన్ హామెద్, యంజాల జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## వికలాంగులకు ట్రై సైకిళ్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**మల్కాజిగిరి, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** ప్రపంచ వికలాంగుల దినోత్సవం సంధర్భంగా మల్కాజిగిరి జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో వికలాంగుల కార్య సంకల్పం (వికాసం) అనే కార్యక్రమం నిర్వహించారు. మంగళ వారం పద్మావతి ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై దివ్యాంగులకు ట్రై సైకిళ్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులపై ప్రతి ఒక్కరు సానుకూల దృక్పథంతో వ్యవహరించాలని, వివక్ష చూపకుండా వారిని అందరితో సమానంగా భావించాలని అన్నారు. సమాజానికి దివ్యాంగులే స్ఫూర్తి ప్రదాతలని ప్రతి విషయంలో వారికి తోడుంటానని ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రాజు, మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ కుమార్, డిపిఓ మల్లిఖార్జున్, ఎఎంహెచ్ఓ నిర్మాల, సిఓ లు వి ఆర్ పి బాబూ తదితరులున్నారు.

## మాస్టర్ రేవంత్ ను అభినందించిన సిపి అభిషేక్ మహంతి



**రామడుగు, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** నవంబర్ 28 నుండి డిసెంబరు ఒకటి వరకు మహారాష్ట్రలోని పూణే ఛత్రపతి స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ 27వ నేషనల్ కరాటే ఛాంపియన్షిప్ పోటీలలో పాల్గొని సిల్వర్ మెడల్ సాధించిన కరీంనగర్ జిల్లా రామడుగు మండల కేంద్రానికి చెందిన ఆరవ తరగతి విద్యార్థి జిట్టవేణి రేవంత్ ను కరీంనగర్ పోలీస్ కమిషనర్ అభిషేక్ మహంతి మంగళవారం అభినందించారు. ఈ సందర్భంగా కమిషనర్ విద్యార్థి రేవంత్ ను ఉద్దేశించి భవిష్యత్తులో చదువుతోపాటు కరాటే లో రాణించి మంచి పేరు సంపాదించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ ఐపీఎస్ వసుంధర యాదవ్ ఉన్నారు. అనంతరం కరాటే విద్యార్థి రేవంత్ ను కరాటే గ్రాండ్ మాస్టర్ శ్రీహన్, వసంత్ కుమార్, కరాటే కోచ్ క్యాస రాజశేఖర్, ఉచిత కరాటే శిక్షణ నిర్వాహకులు జట్టుపల్లి అనిల్ కుమార్ లు పాల్గొన్నారు.

# మైనంపల్లి ఉనికి కోసం.. అభివృద్ధిని అడ్డుకుంటున్న కాంగ్రెస్

- కాంగ్రెస్ పాలనలో ప్రతిపక్ష ఎమ్మెల్యేలకు కనీస గౌరవం లేదు
- అధికారుల సైతం కాంగ్రెస్ నేతల్లా ప్రవర్తిస్తున్నారు
- మల్కాజ్గిరి బిఆర్ఎస్ కార్పొరేటర్ల ధ్వజం

**మల్కాజిగిరి, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి జరిగింది, బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంది ఎక్కడి సమస్యలు అక్కడే పేరుకు పోతున్నాయి. వారు మల్కాజిగిరి ప్రజల కోసం చేస్తున్నది ఏమి లేక పోగా తమ నాయకుడు నియోజక వర్గం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి చేస్తున్న పనులకు అడ్డంకులు సృష్టిస్తున్నారని బీఆర్ఎస్ పార్టీ నాయకులు కార్పొరేటర్లు ధ్వజమెత్తారు. మంగళ వారం మేకల సునీత యాదవ్, చింతల శాంతిరెడ్డి, మీనారెడ్డి మాట్లాడుతూ ఇటీవల కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ ఏర్పాటుచేసి బీఆర్ఎస్ ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పై చేసిన విమర్శలను వారు ఖండించారు. ఈ సందర్భంగా మంగళవారం గౌతమ్ నగర్ డివిజన్ కార్పొరేటర్ మేకల సునీత యాదవ్ పార్టీ కార్యాలయంలో మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుల విమర్శలపై ఘాటుగా స్పందించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు అనుచరులు అనవసరంగా ఎమ్మెల్యేను విమర్శిస్తున్నారని నియోజకవర్గ అభివృద్ధి విషయంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. మల్కాజిగిరి లో రాజకీయాలు విపరీత ధోరణిలో నడుస్తున్నాయని దయచేసి అభివృద్ధి విషయంలో రాజకీయాలు చేసి అభివృద్ధిని అడ్డుకోవద్దని కాంగ్రెస్ నాయకులకు సూచనలు చేస్తున్నామని చెప్పారు. ప్రజలు వేసిన ఓట్లతో గెలిచిన ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి కి సరైన గౌరవం ఇవ్వకుండా కొందరు కాంగ్రెస్ నాయకులు వ్యవహరించడం సిగ్గు చేటని విమర్శించారు. ఎమ్మెల్యే ప్రజల కోసం పనిచేస్తుంటే ఆయనపై బురద జల్లుతున్నారని ఇది మంచి సంప్రదాయం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ నాయకుల మాటలు వింటూ కొంత మంది అధికారులు ప్రజా



నాయకుడుగా ఉన్న ఎమ్మెల్యే కు సహకారం అందించడంలేదని ఇది మంచి పద్ధతి కాదని అధికారులను హెచ్చరించారు. మల్కాజిగిరి లో శిఖండి రాజకీయాలు నడుస్తున్నాయని అవి ప్రజలు గమనిస్తున్నారని చెప్పారు. నాయకులు పార్టీలకతీతంగా ప్రజల కోసం పోటీ పడి పనిచేయాలి కానీ అభివృద్ధిని అడ్డుకోకూడదని తెలియజేసారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే ప్రతిపక్షంలో ఉన్న పార్టీ ఎమ్మెల్యేలు ప్రజల కోసం పనిచేయకూడదా అని బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించారు. ఎవరు అడ్డుకున్నా, తమకు అధికారులు సహకరించకున్నా తాము మాత్రం ప్రజల కోసం పని చేస్తామని ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో 119 నియోజకవర్గాలు ఉంటే అందులో 118 నియోజకవర్గాలలో సుమారు 10 కోట్ల రూపాయల అభివృద్ధి జరిగిందన్నారు. కానీ మల్కాజిగిరి కి నిధులు కాంగ్రెస్ నేతలు ఆపుతున్నారని చెప్పారు. ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి నిరంతరం ప్రజల పక్షాన ఉంటూ మల్కాజిగిరి లో దశాబ్ద కాలంగా నెరవేరని అభివృద్ధి పనులు పరిష్కారానికి కృషి చేస్తున్నారని చెప్పారు. దీర్ఘకాలికంగా ఉన్న వాజ్ పాయ్ నగర్, బొల్లారం గౌతమ్ నగర్ ఆర్ యు బి ల నిర్మాణ పనులకు విధులు మంజూరు చేయించిన ఘనత ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి దక్కుతుందన్నారు. చేస్తున్న పనులకు అడ్డుకోవడం కాదు చేతనైతే మల్కాజిగిరి అభివృద్ధికి కృషి చేయాలని హితువు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, బద్దం పరశురాం రెడ్డి, మేకల రాము యాదవ్, ఏకే మురుగేష్, జగదీష్ గౌడ్, రావుల అంజయ్య ,డోలి రమేష్, ఢిల్లీ పరమేష్, అమిన్ ఉద్దీన్, మండలి చిన్న యాదవ్, భాగ్యానందరావు, ఉపేందర్ రెడ్డి, వంశీ ముదిరాజ్ ,ఉస్మాన్, బైరు అనిల్, నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్ పై.. శ్రీకాంతా చారి విగ్రహం ఏర్పాటు చేయాలి

**జవహార్ నగర్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహం వద్ద అమరుడు శ్రీకాంతాచారి వర్ధంతిని జవహర్ నగర్ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ ఆధ్వర్యంలో శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమానికి తమ జీవితాలను త్యాగం చేసిన తెలంగాణ తొలి అమరుడు శ్రీకాంతాచారి తెలంగాణ ఉద్యమంలో విద్యార్థి నాయకునిగా, చేసిన త్యాగాలు మరవలేవని, ఎక్కడ తెలంగాణ ఉద్యమం ఆగిపోతుందో అని పెట్రోల్ పోసుకొని తెలంగాణ ఉద్యమానికి ఉద్యమానికి కాగడై తెలంగాణ యావత్ సమాజాన్ని మేల్కొల్పిన మహనీయుడు కాసోజు శ్రీకాంతాచారి. తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి ట్యాంక్ బండ్ పై కాసోజు శ్రీకాంతాచారి విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని అన్నారు. ఒకవేళ ఏర్పాటు చేయకపోతే అమరణ నిరాహార దీక్షకు దిగుతామని సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో శ్రీ విరాట్ విశ్వబ్రాహ్మణ సంఘం జవహర్ నగర్ జేఏసీ అధ్యక్షులు విశ్వకర్మ హక్కుల సాధన సమితి రాష్ట్ర కన్వీనర్ మారోజు సోమాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం ఉపాధ్యక్షులు,



శ్రీరామదాసు వెంకటరమణ చారి, విశ్వబ్రాహ్మణ సంఘం ఐక్య సంఘం, మండల అధ్యక్షుడు మారోజు రమేష్ చారి, జే ఏ సి గౌరవ సలహాదారులు పిన్నోజు సుధాకర్ ఆచారి, విశ్వ బ్రాహ్మణ హక్కుల సాధన సమితి నాయకులు రాళ్ల బండి సదానంద చారి, విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పుల్లయ్య చారి, విశ్వకర్మ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రామాచారి, విశ్వ బ్రాహ్మణ సంఘం ఆదర్శనగర్ అధ్యక్షులు, నల్ల నాగుల రమేష్ చారి, వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయం విశ్వబ్రాహ్మణ సంఘం నగేష్ చారి, భాగ్యనగర్ విశ్వబ్రాహ్మణ సంఘం ఆకునూరి శ్రీనివాస్ చారి, చేతి వృత్తుల సహకార సంఘం అధ్యక్షుడు అశోక్ చారి, విశ్వబ్రాహ్మణ సంఘం జేఏసీ ప్రధాన కార్యదర్శి కేకే చారి, జే ఏ సి కోశాధికారి పారుపల్లి మల్లేష్ చారి, కార్యదర్శి ఎం.నరసింహాచారి, విశ్వకర్మ హక్కుల సాధన సమితి అధ్యక్షులు, రాళ్ల బండి బైరవ చారి, కేశవుల రామబ్రహ్మం చారి, విశ్వబ్రాహ్మణ హక్కుల సాధన సమితి ప్రధాన కార్యదర్శి బంగారు చంద్రశేఖర్ చారి, జేఏసీ ప్రచార కార్యదర్శి గాలయ్యచారి, విశ్వబ్రాహ్మణ సంఘం ఆదర్శనగర్ ప్రధాన కార్యదర్శి నవీన్ చారి, నాగభూషణం చారి, పూసోజు సోమాచారి, కర్ణాకర్ చారి, తాటికొండ సత్యనారాయణ చారి వేంకటేష్ చారి మహేష్ చారి,శివయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మొక్కలు నాటిన రోటరీ క్లబ్ సభ్యులు

**ప్రొద్దుటూరు, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో ఖాదర్ బాద్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ సాధుగోపాలకృష్ణ ప్రొద్దుటూరు క్లబ్ ప్రెసిడెంట్ బాలసూర్యారావ్ కార్యదర్శి శ్రీధర్ శర్మ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వై. ప్రసాద్ రెడ్డి పాఠశాల స్థల దాత వెంకటేశ్వర్లు చేతుల మీదుగా మంగళవారం సీతాఫలం నేరేడు జామాయిల్ తదితర 50 మొక్కలను నాటారు. ఈ సందర్భంగా రోటరీ డిస్టిక్ గవర్నర్ సాధు గోపాలకృష్ణ మాట్లాడుతూ మొక్కల పెంపకం అనివార్యమని తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించి భావితరాల మన వారసులకు బాసటగా నిలవాలని రోటరీ క్లబ్ ప్రపంచంలోనే పెద్ద సేవా సంస్థ అని రోటరీ క్లబ్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలను విస్తృతం చేస్తామని తెలియజేశారు. పదవ తరగతిలో 2024 ౹ 25 వ సంవత్సరంలో పాఠశాలలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థికి ఐదు వేల రూపాయలు సాధు గోపాలకృష్ణ బహుమానంగా ఇస్తానని ద్వితీయ స్థానంలో నిలిచిన విద్యార్థికి స్పందన స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు రోటరీ పాస్ట్ ప్రెసిడెంట్ నగదు బహుమానంగా ఇస్తానని మూడో స్థానంలో నిలిచిన విద్యార్థికి రోటరీ క్లబ్ సెక్రటరీ శ్రీధర్ శర్మ మూడు వేల రూపాయలు ఇస్తానని రోటరీ క్లబ్



ప్రెసిడెంట్ సెక్రటరీలు ఆ విద్యార్థులకు జ్ఞాపికలు అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇబ్బంది రాగుల సురేష్, రామాంజనేయులు, సుభద్ర, శ్రీదేవి, బుజ్జమ్మ, పర్యావరణ మిత్ర రోటరీ క్లబ్ వైస్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి, గుర్రం రామకృష్ణ, కొవ్వూరు రవికుమార్ రెడ్డి, మిడ్ టౌన్ రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ తుకారం, పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ పయనం

### బిజెపి రాష్ట నాయకులు రాజేశ్వర్ రావ్ దేశ్ పాండే

**సంగారెడ్డి, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి 11 నెలలు గడిచిన ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అనే చెందనంగ రాష్ట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలన ఉందని బిజెపి రాష్ట నాయకులు రాజేశ్వర్ రావ్ దేశ్ పాండే అన్నారు. బుధవారం బిజెపి రాష్ట అధ్యక్షుడు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పిలుపు మేరకు బిజెపి జిల్లా పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారంటీలు అరవై ఆరు అబద్ధాలు అంటూ కొండాపూర్ మండలం సదాశివపేట మున్సిపాలిటీలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సంధర్బంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ బి అర్ ఎస్ ప్రభుత్వాలు రాష్ట ప్రజలకు ఒరగబెట్టింది ఏమి లేదన్నారు. అధికారం అడ్డం పెట్టుకొని రాష్ట్రాన్ని దోచుకున్నారని పేర్కొన్నారు.కాళేశ్వరం ప్రాజెక్టు పేరున బి అర్ ఎస్ ప్రభుత్వం లక్ష కోట్లు దొచుక తిన్నదని తెలిపారు. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం మూసి నది ప్రక్షాళన పేరున లక్షన్నర దోపిడీకి స్కెచ్ వేసిందన్నారు. బిజెపి ప్రభుత్వంలోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని తెలిపారు. యువతకు ఉపాధి కల్పించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం చేందిదని తెలిపారు. రైతు రుణమాఫీ ఓ బోగస్, రైతు బంధు లేదనీ రైతు పంటలకు బోనస్ కల్పించ లేదనీ తెలిపారు.మహిళలకు మహాలక్ష్మి పథకం లేదనీ పేర్కొన్నారు. 200 వందల యూనిట్ వరకు ఉచిత కరెంటు అన్నారు ఎక్కడ అమలు కావడం



లేదనీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం గద్దె నెక్కిన వెంటనే అబద్ధాలు చెప్పడం అలవాటు చేకొందని అన్నారు. కాంగ్రెస్ మోసాలకు చెక్ పెట్టే రోజులు దగ్గరలోనే ఉన్నాయన్నారు. ఈ ర్యాలీలు రాష్ట వ్యాప్తంగా జరుగుతున్నవని తెలిపారు. కాంగ్రెస్ మోసాలను ప్రజలకు తెలుపుతూ సమాయత్తం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు ఓదెల మాణిక్ రావ్, ఓబీసీ మొర్చా రాష్ట నాయకుడు సురెంధర్, మండల పార్టీ అధ్యక్షుడు సుధాకర్, మల్లేశం పట్టణ అధ్యక్షుడు శ్రీనివాస్, యువత నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ లో ప్రజా పాలన విజయోత్సవ సభ

### ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ రామచంద్రు నాయక్



**డోర్నకల్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి ప్రజలు మెచ్చిన సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ఏడాది కాలం పూర్తయిన సందర్భంగా డోర్నకల్ పట్టణంలో ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ అధ్వర్యంలో మంగళవారం విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. రైల్వే స్టేషన్ నుండి, గాందీ సెంటర్ మున్సిపల్ కార్యాలయం వరకు ఎమ్మెల్యే ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు ప్రజాప్రతినిధులు ర్యాలీ నిర్వహించి బహిరంగ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్ర నాయక్ మాట్లాడుతూ నీళ్ల నిధులు నియామకాలతో మిగులు బడ్జెట్ తో ఏర్పడిన తెలంగాణను కేసీఆర్ కుటుంబం అప్పులపాలు చేసిందన్నారు. 10 సంవత్సరాల్లో కేసీఆర్ ప్రభుత్వం చేయని అబివృద్ధి పనులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తుందని వివరించారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తూ ప్రజాపాలన అందిస్తున్నామని తెల్ల రేషన్ కార్డు ఉన్న ప్రతి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం కాంట్రాక్టర్లకు కొమ్ముకాస్తూ అభివృద్ధిని చేయలేదని. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన సంవత్సరంలో ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నామని నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ఇచ్చిన ప్రతి హామీ నెరవేరుస్తానని డోర్నకల్ అంటే నాకు ఒక గుండెకాయ లాంటిదని ఐదు సంవత్సరాలలో అభివృద్ధి చేసి చూపిస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వీరన్న వైస్ చైర్మన్ కోటిలింగం పట్టణ అధ్యక్షుడు కాల సుమేత్ జైన్ మండల పార్టీ అధ్యక్షుడు జగదీష్, జిల్లా పార్టీ ఉపాధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ యాదవ్ ఎల్లావుల హరికృష్ణ శీలం శ్రీనివాస్ మాదా శ్రీనివాస్ హనుమ ఖాదర్ బాబా కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్. తాసిల్దార్ ఎంపీడీవో అధికారులు పాల్గొన్నారు.

## వికలాంగులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్స్ పంపిణీ



**అంబర్ పేట, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** వికలాంగులు ఆత్మస్థైర్యంతో అన్ని రంగాల్లో దూసుకుపోవాలని అంబర్ పేట శాసనసభ్యుడు కాలేరు వెంకటేష్ అన్నారు. ప్రపంచ వికలాంగుల దినోత్సవం పురస్కరించుకొని జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో అంబర్ పేట మున్సిపల్ గ్రౌండ్ లో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని వికలాంగులకు 15 వీల్ చైర్స్ ,30 ట్రై సైకిల్స్ లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు విజయ్ కుమార్ గౌడ్, అమృత, కన్నె ఉమ రమేష్ యాదవ్ మహాలక్ష్మి లు పాల్గొన్నారు. అనంతరం జిహెచ్ఎంసి వర్కర్లకు క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులకు వీల్ చైర్స్, ట్రై సైకిల్స్ ఇవ్వడం మంచిదే కానీ వారికి ఎంతో ఉపయోగంగా ఉండే బ్యాటరీ వెహికల్స్ ఇస్తే బాగుంటుందని ఎమ్మెల్యే జిహెచ్ఎంసి కమిషనర్, అధికారులుసూచించారు మరో విడతలో వికలాంగులకు బ్యాటరీ వీల్ చైర్స్ ఇస్తే బాగుంటుందని కోరారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మున్సిపల్ కమిషనర్ దివాకర్, అర్బన్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ రజిత తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్



**అల్వాల్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అల్వాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను అడిషనల్ కలెక్టర్ రాధిక గుప్తా పరిశీలించారు. నిర్మాణం పురోగతిని సమీక్షిస్తూ త్వరితగతిన ప్రారంభోత్సవం చేయుటకు అవసరమైన ఏర్పాట్ల పై అధికారులతో చర్చించారు. తెలంగాణ డయాగ్నస్టిక్స్ మినీ హబ్ ఏర్పాటుకు సంబంధించిన పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆమె ఆదేశించారు. ఈ తనిఖీకి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి (డీఎంహెచ్ఓ) డాక్టర్ టీ రఘునాథ్ స్వామి, ఇంజనీరింగ్ శాఖ అధికారులు, ఇతర సిబ్బంది హాజరయ్యారు.

## రామడుగులో ఘనంగా దివ్యాంగుల దినోత్సవం



**రామడుగు, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** ప్రపంచ దివ్యంగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని రామడుగు మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో మండల విద్యాధికారి అంబటి వేణు కుమార్ సమక్షంలో దివ్యాంగ విద్యార్థులకు ఆటల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోటీల్లో గెలుచుకున్న విద్యార్థులకు బహుమతులు ప్రధాన చేశారు. అనంతరం మండల విద్యాధికారి మాట్లాడుతూ దివ్యాంగులైన విద్యార్థులు మామూలు విద్యార్థులకు తక్కువ కాకుండా ఉండాలని క్యాంపులు నిర్వహించి వారిలో ఉండే వైకల్యాన్ని గుర్తించడం జరుగుతుందన్నారు. తద్వారా వారికి కావలసిన వీల్ చైర్, హియర్ రింగ్ ఎడ్స్, లో లీటర్ మొదలగునవి సమకూర్చడం జరుగుతుందన్నారు. దీంతోపాటు అవసరమైన విద్యార్థులకు ఫిజియోథెరపీ అందించడం జరుగుతుందన్నారు. విద్యార్థులకు ఎస్కార్ట్ అలవెన్స్ కూడా ఇప్పించడం జరుగుతుందన్నారు. గ్రహణ మొర్రి, గ్రహణ శూల, శస్త్ర చికిత్సలను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు రత్నాకర్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ శ్రీనివాస్, భవిత కేంద్రం ఇంచార్జ్ తిరుమల దేవి, ఉపాధ్యాయులు సురేఖ, హరిత, సుధాకర్, క్రాంతి, శ్రీ కన్య తదితరులు పాల్గొన్నారు.

## శుభ్రతపై మధ్యాహ్న భోజన వర్కర్లకు అవగాహన

### వంట చేసే సభ్యులు వ్యక్తిగత శుభ్రతను పాటించాలి తహసీల్దార్ కృష్ణ ప్రసాద్





**అశ్వారావుపేట, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** అశ్వారావుపేట మండలంలో పనిచేస్తున్న మధ్యాహ్న భోజన వర్కర్లకు మంగళవారం ఎంఈఓ ప్రసాద్ రావు అధ్యక్షతన అశ్వారావుపేటలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ అవగాహన సదస్సుకు స్థానిక తహసీల్దార్ కృష్ణ ప్రసాద్, ఎంపీడీఓ ప్రవీణ్ కుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.మధ్యాహ్న భోజనం వంట చేసే గ్రూప్ సభ్యులు తప్పనిసరిగా శుభ్రత పాటించాలని కోరారు. వంట చేసే ముందు కాళ్లు, చేతులు పరిశుభ్రంగా కడుక్కోవాలని, తలకు టోపీ ధరించి పరిశుభ్రమైన వాతావరణంలో మాత్రమే భోజనం వండాలని సూచించారు. పాఠశాలకు వచ్చిన బియ్యం ముందుగానే శుభ్రపరుచుకుని డబ్బాలో పోసుకోవాలని, మంచి నీటితో మాత్రమే వంట చేయాలని,వంటకు ఉపయోగించే కూరగాయలు సాధారణంగా మునగాకు, కరివేపాకు, చింతాకు స్వయంగా పండించినదైతే చాలా మేలని, పిల్లలకు బలాన్ని చేకూరుస్తాయని తెలిపారు. బయట షాప్ ల ద్వారా తీసుకువచ్చే కూరగాయలు శుభ్రమైన నీటితో కడగాలని, అందులో పుచ్చులు, పురుగులు లేకుండా జాగ్రత్తగా చూసి వండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు హరిత పాల్గొన్నారు.

## జాతీయ ఆట్యా పాట్యా పోటీలకు గన్నవరం విద్యార్థులు



**గన్నవరం, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** జాతీయ స్థాయి సీనియర్ ఆట్యా పాట్యా ఛాంపియన్ షిప్ పోటీలకు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల నుండి ఇద్దరు విద్యార్థులు ఎంపికైనట్లు పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు పి.ఉమా దేవి మంగళ వారం నాడు తెలిపారు. ఈ నెల 30వ తేదీన భీమవరంలో జరిగిన రాష్ట్ర స్థాయి ఆట్యా పాట్యా పోటీలలో కృష్ణా జిల్లా నుండి ప్రాతినిధ్యం వహించిన గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల లో 9 వ తరగతి విద్యార్థులైన పి.మల్లిఖార్జునరావు, జి.నాగ బాలాజీ లు చక్కటి నైపుణ్యం ప్రదర్శించి జట్టు తృతీయ స్థానం సాధించడానికి కృషి చేసినట్లు ఆమె తెలిపారు. ప్రతిభ కనబరచిన మల్లిఖార్జున రావు, నాగ బాలాజీ లను సెలక్షన్ కమిటీ రాష్ట్ర జట్టు కు ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. జనవరి 2వ తేదీ నుండి 5వ తేదీ వరకు మహారాష్ట్ర రాష్ట్రం, షెగల్ లో జరుగబోయే జాతీయ స్థాయి సీనియర్ ఆట్యా పాట్యా పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు తరపున మల్లిఖార్జున రావు, నాగ బాలాజీ లు ప్రాతినిధ్యం వహిస్తారని తెలిపారు. ప్రతిభ కనబరచిన విద్యార్థులను వారికి ఉత్తమ శిక్షణ ఇచ్చి ప్రోత్సహించిన వ్యాయామ విద్య సహాయకులు ధనియాల నాగరాజు, షేక్ మీరా సాహెబ్ లను ఉమా దేవితో పాటు ఉపాధ్యాయ, ఉపాధ్యాయేతర సిబ్బంది అభినందనలు తెలిపారు.

## యాంటీ డ్రగ్, ర్యాగింగ్ పై అవగాహన



**బెల్లంకొండ, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల యాంటీ డ్రగ్ యాంటీ ర్యాగింగ్ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బెల్లంకొండ ఎస్ఐ ప్రవీణ్ సిబ్బందితో విచ్చేయడం జరిగింది. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ బత్తుల ఉమాదేవి మాట్లాడుతూ ప్రపంచాన్ని భూతం లా పట్టి పీడిస్తున్నది,ఎంతోమంది యువతను నిర్వీర్యం చేస్తున్న డ్రగ్స్ భూతంను సమాజం నుండి ప్రతి ఒక్కరూ తరిమికొట్టాలి. డ్రగ్స్, ర్యాగింగ్ పై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. బెల్లంకొండ ఎస్ఐ ప్రవీణ్ మాట్లాడుతూ డ్రగ్స్ నిషేధిత ఉత్ప్రే రకాలు వినియోగించడం నేరం. కాబట్టి డ్రగ్స్ జోలికి వెళ్ళవద్దు డ్రగ్స్ వినియోగించినా, వినియోగించే వారికి సహకరించిన కఠినమైన శిక్షలు ఉంటాయని, డ్రగ్స్ కు దూరంగా ఉండాలని అన్నారు. మనం చేయవలసిన పనులేవో మనం చేయకూడని పనులేవో తెలుసుకుని చక్కగా ఆచరించాలని, అంతేకాకుండా, ఎవరైనా డ్రగ్స్ వాడుతున్నట్లు దృష్టికి వస్తే, వెంటనే మాకు సమాచారం అందించాలని ఎస్ఐ,ప్రవీణ్ తెలిపారు.ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రామ్ అధికారి జె. లక్ష్మి సులోచన మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి తమ కర్తవ్యాన్ని నిర్వర్తించాలని డ్రగ్స్ ర్యాగింగ్ వంటి విషయాల జోలికి పోరాదని ప్రతి ఒక్క విద్యార్థి తమ తల్లిదండ్రుల కష్టాన్ని గుర్తెరిగి విద్యను అభ్యసించాలని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల బాలికా నోడల్ ఆఫీసర్ జి.కుసుమ కుమారి విద్యార్థులపై జరుగుతున్న వేధింపులపై అనేక చట్టాలు ఉన్నాయని, ఫోక్సో చట్టం కింద కేసు నమోదు అయితే జీవితం సర్వనాశనమైనట్టేనని, ప్రతి విద్యార్థి బాధ్యతతో విద్యాభ్యాసం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏ,ఎస్ఐ ముసలరావు అధ్యాపకులు ఎ.రత్న కుమారి,బివై సత్యప్రభ,షేక్ రిహానా,వై రమేష్ బాబు, ఎం సాంబశివరావు విద్యార్థులు పాల్గొన్నారు.

## వలిగొండలో శ్రీకాంతాచారి 15వ వర్ధంతి



**వలిగొండ, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల కేంద్రంలో పాత బస్టాండ్ రాజీవ్ గాంధీ విగ్రహం సెంటర్ వద్ద మలిదశ తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన ఉద్యమంలో తొలి అమరుడు కాసోజు శ్రీకాంతాచారి వర్ధంతి మంగళవారం ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి సమావేశానికి మారగోని శ్రీనివాస్ గౌడ్ తెలంగాణ ఉద్యమకారుల ఫోరం వలిగొండ మండల అధ్యక్షులు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథి జోగు అంజన్న రాష్ట్ర ఉపాధ్యక్షులు, ప్రత్యేక అతిథి కళ్లెం లక్ష్మారెడ్డి తెలంగాణ ఉద్యమకారుల ఫోరం యాదాద్రి భువనగిరి జిల్లా గౌరవాధ్యక్షులు పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా జోగు అంజన్న మాట్లాడుతూ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీని తక్షణమే నెరవేర్చాలని ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో శీలం స్వామి, బత్తిని రవీందర్, బచ్చు శ్రీనివాస్, మైసొల్ల రమేష్, పాతకోట నరేష్, పబ్బు స్వామి, మల్లం వెంకటేశం, దండ మల్లికార్జున్, పుసునూరిలింగస్వామి, ఐటిపాముల పుష్పమ్మ, రాము సింగ్, మారగోని నరసింహ గౌడ్, శ్రీనివాసచారి, మునుకుంట్ల అశోక్, శీలం ఇందిర, ఎల్లంకి పాండు, రామ్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

## యాదవ మహాసభ పాలకుర్తి మండల కమిటీ ఎన్నిక

### అధ్యక్షుడిగా సలేంద్ర శ్రీనివాస్ యాదవ్

### ప్రధాన కార్యదర్శిగా సంఘీ వెంకన్న యాదవ్



**పాలకుర్తి, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** అఖిలభారత యాదవ మహాసభ పాలకుర్తి నూతన మండల అధ్యక్షుడిగా పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, ప్రధాన కార్యదర్శిగా సిరిసిల్ల గూడెం గ్రామానికి చెందిన సంగి వెంకన్న యాదవ్ లతో పాటు నూతన కార్యవర్గాన్ని నియమించినట్లు అఖిలభారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షుడు బనుక సిద్ది రాజ్ యాదవ్ మంగళవారం తెలియజేశారు. మండల నూతన కమిటీ ఉపాధ్యక్షులుగా చిలువేరు వీరన్న యాదవ్ (ముత్తారం) తొడుసు మల్లేష్ యాదవ్ (ఈరవెన్ను) చిలువేరు మహేందర్ యాదవ్ (లక్ష్మీనారాయణ పురం) నియమించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా మండల అధ్యక్షుడిగా ఎన్నికైన సలేంద్ర శ్రీనివాస్ యాదవ్, కార్యదర్శి సంఘీ వెంకన్న లు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో మండల వ్యాప్తంగా అన్ని గ్రామాల్లో అఖిల భారత యాదవ మహాసభ గ్రామ కమిటీలను పూర్తి చేస్తామని తెలిపారు. భవిష్యత్తులో యాదవ సంఘం హక్కుల సాధన కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చిలువేరి కృష్ణమూర్తి, తోటకూరి పాండు కృష్ణ, బై కానీ ఐలేష్, కత్తుల యాకయ్య, సలేంద్ర వెంకటయ్య, సలేంద్ర సోమన్న, కత్తుల రామచందర్, సంఘం సభ్యులు బెల్లి దేవేందర్, శిల లింగయ్య యాదవ్, బెల్లి సతీష్ యాదవ్ , బెల్లి యుగెందర్ యాదవ్, కత్తుల నరేష్ యాదవ్, కత్తుల సోమన్న యాదవ్, తొడుసు విరాన్న యాదవ్, రాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దఅంబర్ పేట్ లో ప్రజా పాలన విజయోత్సవాలు



**అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** ప్రజాపాలన విజయోత్సవాలలో భాగంగా అర్బన్ డే కార్యక్రమం కింద మంగళవారం పెద్దఅంబర్పేట్ మున్సిపాలిటీ పరిధి జెసిబి షోరూమ్ నుండి 5వ వార్డులోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ హాల్ వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం పారిశుధ్య సిబ్బందికి సేఫ్టీ కిట్స్ పంపిణీ, సన్మానం, ప్రశంసా పత్రాలు అందజేసి సిబ్బందికి మెడికల్ హెల్త్ క్యాంప్ ఏర్పాటు చేశారు. 10 మహిళ స్వయం సహాయక గ్రూపుల వారికి సుమారు కోటి రూపాయల లోను మంజూరు చెక్కును వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లతో కలిసి చైర్ పర్సన్ పండుగల జయశ్రీ అందజేశారు. ఈ కార్యక్రమంలో చైర్ పర్సన్ పండుగల జయశ్రీ రాజు, వైస్ చైర్ పర్సన్ చామ సంపూర్ణ విజయ శేఖర్ రెడ్డి, కమిషనర్ ఎస్ .రవీందర్ రెడ్డి, కౌన్సిలర్ లు, స్థానిక నాయకులు, అధికారులు, స్వయం సహాయక సంఘాలు రిసోర్స్ పర్సన్ లు, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అంబులెన్స్ లను ప్రారంభించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



**వేములవాడ, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** వేములవాడ ఏరియా ఆస్పత్రిలో నిర్వహించిన ప్రజాపాలన విజయోత్సవల్లో పాల్గొని ఇటీవల నూతనంగా రుద్రంగి కోనరావుపేట మండలాలకు మంజూరు అయిన అంబులెన్సను జెండా ఊపి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ సరిగ్గా ఏడాది క్రితం ఇదే రోజు రాష్ట్రంలో ప్రజా పాలనకు నాంది పలికిందని ప్రజా ఆశీర్వాదంతో ఏర్పడిన ప్రజా పాలన నేటికి సంవత్సరం పూర్తి చేసుకుందని అన్నారు. ఏడాది పూర్తయిన సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున విజయోత్సవ సంబరాలు నిర్వహిస్తున్నాం అన్నారు. ఇప్పటికే వరంగల్లో మహిళల పండగ, మహబూబ్నగర్లో రైతుల పండుగ నిర్వహించాం అన్నారు. రేపు పెద్దపల్లిలో యువత కోసం పండగ నిర్వహించబోతున్నాం. రాష్ట్ర ప్రభుత్వ సూచన మేరకు వేములవాడ సిరిసిల్ల మున్సిపాలిటీలో పండగ వాతావరణం ర్యాలీ చేపట్టడం జరిగిందని మున్సిపాలిటీలో పనిచేసే సిబ్బందికి హెల్త్ మెగా హెల్త్ క్యాంపు ఏరియా ఆసుపత్రిలో నిర్వహించి అన్ని రకాల పరీక్షలు నిర్వహించడం జరిగిందని రుద్రంగి కోనరావుపేట మండలాలకు మంజూరు అయిన అంబులెన్సను నేడు ప్రారంభించడం జరిగిందని గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి అంబులెన్స్ లను ప్రారంభించడం జరిగిందని గత నెల 20న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వేములవాడ పట్టణంలో 1000 కోట్లతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని రేవంత్ రెడ్డి నాయకత్వంలో అభివృద్ధి సంక్షేమం రెండు కళ్ళల ముందుకు వెళ్తున్నాం అన్నారు. 76 కోట్ల ద్వారా రాజన్న భక్తులు ఎంతగానో ఎదురుచూసే ఆలయ విస్తరణకు భూమి పూజ నిర్వహించమన్నారు 47 కోట్లతో రోడ్డు వెడల్పు, తిప్పాపూర్ మూడవ బ్రిడ్జి నిర్మాణానికి ఆరు కోట్లు నిర్వాసితులకు ఇచ్చి పనులు ప్రారంభించడం జరుగుతుందని 3 కోట్లతోగుడి చెరువు మూలవాగులలో మురికి నీరు కలవకుండా నిర్మాణం చేపట్టడం జరుగుతుందని మల్కాపేట ప్యాకేజ్ 9, మర్రిపల్లి రిజర్వాయర్ కలికోట సూరమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులు శరవేగంగా జరుగుతున్నాయి అన్నారు. ప్రజా ప్రభుత్వం లో రైతన్నలకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేశాం అన్నారు. ఇప్పటికే రాష్ట్రంలో మహిళా తల్లులకు ఉచిత ప్రయాణం కల్పించాంమని ఆరోగ్యశ్రీ పరిమితి పది లక్షల వరకు పెంపు,200 యూనిట్లకు ఉచిత కరెంటు రైతులకు ఏకకాలంలో రుణమాఫీ చేయడం జరిగిందని వైద్య చికిత్స అందించడానికి ఎల్ఓసి లను కూడా మంజూరు చేయడం జరుగుతుంది అన్నారు. ఇప్పటికే 50 కోట్లు తో యారన్ డిపో మంజూరు,ఏరియా ఆస్పత్రిలో బ్లడ్ బ్యాంక్ సేవలు ప్రారంభించబోతున్నాంమని మన ప్రాంతంలో ప్రజా అవసరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో తీర్చే బాధ్యత తీసుకున్నఅని ప్రజా ప్రభుత్వం ఏర్పడిన సంవత్సర కాలంలోనే జిల్లా ప్రజల సమస్యలను అత్యధికంగా పరిష్కరించామని ఆయన పేర్కొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వంలోనే సంక్షేమ పథకాలు

### ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి



**తాండూరు, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నిరుపేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని ఎమ్మెల్యే బి మనోహర్ రెడ్డి వెల్లడించారు. ప్రజా పాలన ప్రజా విజయోత్సవాలు పురస్కరించుకొని బషీరాబాద్ మండల పరిధిలోని ఖాసిం పూర్, మల్కనగిరి, బాబు నాయక్ తండ, ఇందర్చేడ్, జీవన్గి తదితర గ్రామాలలో అభివృద్ధి పనులను అనుసరించి శంకుస్థాపనలు, ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బి.మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒక్క సంవత్సరంలో 50వేల ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కిందని స్పష్టం చేశారు. అర్హులైన రైతులందరికీ రైతు భరోసా అందుతుందని రైతులకు భరోసా కల్పించారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. ఉచిత విద్యుత్ సరఫరా అమలు చేయడం జరిగిందని అన్నారు. రాయితీ పైన గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను విడతలవారీగా అమలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. అన్ని అభివృద్ధి పనులతో పాటు, విద్యా వైద్య పరంగా తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో కొనసాగించడమే కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యమని వెల్లడించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి పనులను టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓర్వలేకపోతున్నారని, టిఆర్ఎస్ నాయకుల పై మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాటల ప్రభుత్వమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ వై. వెంకటేష్, తాండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్ రెడ్డి మార్కెట్ కమిటీ చైర్మన్ మాధవరెడ్డి, సొసైటీ చైర్మన్ వెంకటరాంరెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ అజయ్ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ చందర్ నాయక్, మాజీ జెడ్పిటిసి రాకేష్ మహరాజ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కలాల్ నర్సింలు గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణరావు, నియోజకవర్గస్థాయి, మండల స్థాయి అధికారులు, మండల స్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బైంసాలో శ్రీకాంత చారి వర్ధంతి



**భైంసా, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** పట్టణం లోని బస్టాండ్ డాక్టర్ లైన్ చౌరస్తా దగ్గర జన సేన పార్టీ ఆధ్వర్యంలో వీరుడికి జోహార్లు అర్పిస్తూ ఉద్యమ వందనాలు తెలియచేయడం జరిగింది. తెలంగాణ మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంత్ చారి. మహనీయుడి వర్ధంతి ని జన సేన పార్టీ నిర్మల్ జిల్లా నాయకులు సుంకెట మహేష్ బాబు పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీకాంత్ చారి త్యాగాలను యువత ఆదర్శంగా తీసుకొని ముందుకు కొనసాగాలి. శ్రీకాంత్ చారి జయంతి, వర్ధంతిలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలి. శ్రీకాంత్ చారి జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆత్మార్పణం చేసుకున్న శ్రీకాంతాచారి అమరత్వాన్ని తెలంగాణ ప్రజలు ఎప్పటికీ మరువరదన్నారు. ఇలాంటి విరుడిని కన్న వారి తల్లి తండ్రుల కు మా పాదాభివందనాలు తెలియచేస్తున్నాం. ఈ కార్యక్రమంలో విశ్వ బ్రహ్మణ సంఘం టౌన్ ప్రధాన కార్యదర్శి రామోజివార్. గంగాప్రసాద్, సాయినాథ్, శ్రీనివాస్, ఫారుఖ్, సచిన్, విట్టల్ సింగ్, చిన్నన్న తదితరులు పాల్గొన్నారు.

## కుష్టు వ్యాధి గ్రస్తులకు పాదరక్షల పంపిణీ



**అబ్దుల్లాపూర్ మెట్, డిసెంబర్ 3(నిఘా న్యూస్):** ప్రపంచ వికలాంగుల దినోత్సవం సందర్భంగా పసుమాముల సంతోష్ నగర్ లెప్రసీ కాలనీలో మంగళవారం లెప్రాసొసైటి సంస్థ ప్రతినిధులు కుష్టువ్యాధి భాదితులకు రంగారెడ్డి జిల్లా లెప్రసి వైద్యాధికారి డిఎల్ ఓ డాక్టర్ పాపారావు చేతుల మీదుగా ఏంసిఆర్ ఫుట్ వేర్ (పాదరక్షలు) ఉచితముగా పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో పారామెడికల్ ఆఫీసర్ (పిఎంఒ) సులోచన ఎల్టి యాదగిరి, లేప్రాసొసైటీ బాబురావు (ఫిజియోథెరపిస్ట్), వి.శాంతిరాజు (డిపిఎంఒ) స్లాప్ టిస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం.రమేష్ కాలనీ పెద్దలు పుల్లయ్య పెంటయ్య, అజిత్, ప్రమీల కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు

### రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్తకొండ బాబు



**గోకవరం, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** భారతదేశ ప్రథమ రాష్ట్రపతి బాబు రాజేంద్రప్రసాద్ జయంతి వేడుకలు జగ్గంపేట డి ఎన్ టి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు ముఖ్యఅతిథిగా హాజరై బాబు రాజేంద్రప్రసాద్ చిత్రపటానికి పూలమాలవేసి అంజలి ఘటించి స్కూల్ విద్యార్థులకు చాక్లెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ కాంగ్రెస్ లో భారత స్వాంతంత్ర్యోద్యమ కాలంలో చేరినఅతడు బీహార్ లో ప్రముఖ నాయకునిగా ఎదిగారని మహాత్మాగాంధీ మద్దతుదారునిగా అతడు 1931 లో జరిగిన ఉప్పు సత్యాగ్రహం, 1941లోజరిగిన క్విట్ ఇండియా ఉద్యమాలలో పాల్గొని జైలుశిక్ష అనుభవించారని 1946 ఎన్నికల తరువాత ఆయన ఆహారం, వ్యవసాయం శాఖకు భారత ప్రభుత్వంలో మంత్రిగా పనిచేసిన ఆయన భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి అని 1948 నుండి 1950 వరకు భారత రాజ్యాంగ ముసాయిదా తయారీ కోసం ఏర్పరచబడిన సంఘానికి అధ్యక్షత వహించారు అని 1950లో భారతదేశం గణతంత్ర రాజ్యంగా అవతరించిన తరువాత అతడు రాగ్యాంగ పరిషత్తు ద్వారా మొదటి రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడు. 1951 సార్వత్రిక ఎన్నికల తరువాత అతడు మొదటి భారత పార్లమెంటు ఎలక్టోరల్ కాలేజ్ ద్వారా రాష్ట్రపతిగా ఎన్నుకోబడ్డాడు. ఒక రాష్ట్రపతిగా అతడు పక్షపాత ధోరణి లేకుండా, ఉన్నత పదవులలో ఉన్నవారు స్వతంత్రంగా వ్యవహరించేందుకు గాను కాంగ్రెస్ పార్టీ రాజకీయాల నుండి వైదొలగి కొత్త సంప్రదాయాన్ని నెలకొల్పాడు. ఈ పదవి అలంకారప్రాయ మైనదైనప్పటికీ అతడు భారతదేశంలోవిద్యాభివృద్ధిని ప్రోత్సహించేందుకు గాను అప్పటి ప్రధానమంత్రి జవాహర్ లాల్ నెహ్రూ కు వివిధ సందర్భాలలో సలహాలనిచ్చేవాడు. 1957లో అతడు రెండవసారి రాష్ట్రపతిగా ఎన్నికై, రెండు సార్లు భారత రాష్ట్రపతి పదవినలంకరించిన ఏకైక వ్యక్తిగా చరిత్రలో నిలిచి ఆధునిక భారతదేశానికి వారిదిగా నిలబడ్డారని కొండబాబు కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా విభిన్న ప్రతిభవంతుల అధ్యక్షులు మండపాక అప్పన్న దొర, ఉపాధ్యాయులు జి సత్యనారాయణ, జీ వెంకటేశ్వరరావు, ఏ ఎం టి ఫిజియోథెరపీ క్లినిక్ డాక్టర్ శ్రీరామ్ మూర్తి, అలమండ తాతారావు, పడాల చంటిబాబు, పప్పు సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శ్రీకాంతాచారి వర్ధంతి



**కోరుట్ల, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ మలిదశ పోరాటంలో తొలి అమరుడు విశ్వబ్రాహ్మణ ముద్దుబిడ్డ,కాసోజు శ్రీకాంతచారి వర్ధంతిని ఘనంగా నిర్వహించారు.శ్రీకాంత్ చారి ఆత్మబలి దానం తర్వాతే తెలంగాణ ఉద్యమం మరింత ఊపందుకుందనీ.మంగళ వారం కాసోజు శ్రీకాంత చారి వర్ధంతి ని పురస్కరించుకొని,ఘనంగా నివాళులు అర్పించారు. ఈ వర్ధంతి కార్యక్రమంలో జగిత్యాల జిల్లా సేవాదళ్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు బెజ్జారపు భూమాచారి,మెట్టుపల్లి మండల్ కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్ ఇల్లేందుల రాజు,మెట్టుపల్లి టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బెజ్జరాపు శ్రీనివాస్, తుమ్మనపల్లి రాజేందప్రసాద్, తాడూరి రంగయ్య. శ్రీపాద లింబాద్రి,సహకార సంఘాల అధ్యక్ష, కార్యదర్సులు పొలాస శేఖర్,మల్లేశం,బెజ్జరాపు గంగాధర్,కతిరాజ్ శంకర్,శ్రీ గద్దె శేఖర్,గోగులకొండ జగదీష్,వెంకటరమణ పాల్గొన్నారు.

# ఎమ్మెల్యేగా ఏడాదిలో చేసిన అభివృద్ధి

### ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం



**కరీంనగర్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** చొప్పదండి నియోజకవర్గం ప్రజల ఆశీర్వాదంతోనే ఎమ్మెల్యేగా విజయం సాధించానని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యేగా ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా గంగాధర మండలం మధుర నగర్ లోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. సందర్భంగా ఎమ్మెల్యే సత్యం మాట్లాడుతూ నియోజకవర్గంలోని ఆరు మండలాలకు సాగునీరందించ డానికి ఏర్పాటు చేయనున్న ఓటిలకు గతంలో ఇద్దరు ఎమ్మెల్యేలు రెండుసార్లు ప్రారంభించి పనులను అసంపూర్తిగా వదిలేశారన్నారు. ఎమ్మెల్యే గెలిచిన తర్వాత సాగునీటి రంగంపై ప్రత్యేక దృష్టి సారించామన్నారు. పోటీల నిర్మాణంపై సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారి ఆదేశాల మేరకు ప్రస్తుతం పనులు వేగంగా జరుగుతున్నాయన్నారు. వరద కాలువపై ఓటీల నిర్మాణం పూర్తయితే నియోజకవర్గంలోని 27 వేల ఎకరాలకు సాగునీరు అందుతుంది అన్నారు. విద్యాభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇంటిగ్రేటెడ్ స్కూలును త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. నియోజకవర్గంలో త్వరలోనే డిగ్రీ కళాశాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఉపాధి నిమిత్తం గల్ఫ్ దేశాలు వెళ్లే వారికి అవసరమైన ట్రైనింగ్ ఇవ్వడానికి నియోజవర్గంలో అడ్వాన్స్ ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేయాలని సీఎం కు వివరించగా ఒప్పు కున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రైతు సంక్షేమ ప్రభుత్వం నడుస్తోందన్నారు. నియోజకవర్గంలోని రైతన్నలకు 250 కోట్ల రుణమాఫీ జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నిరజ, చొప్పదండి, రామడుగు, బోయినపల్లి, మార్కెట్ కమిటీ చైర్మన్లు కొత్తూరి మహేష్, బొమ్మరవేణి తిరుమల, బోయిని ఎల్లేష్ యాదవ్, చొప్పదండి మున్సిపల్ కౌన్సిలర్ కొట్టే అశోక్, ఐదు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, పురుమల్ల మనోహర్, చిలువేరి నారాయణ, దొంగ ఆనంద రెడ్డి, వన్నెల రమణారెడ్డి, పుల్కం నరసయ్య, బండపల్లి యాదగిరి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, సత్తు కనకయ్య, రామిడి రాజిరెడ్డి, రోమాల రమేష్, దోర్నాల శ్రీనివాసరెడ్డి, రుద్ర మల్లేశం, తోట మల్లారెడ్డి, దుబ్బాసి బుచ్చయ్య, తోట కరుణాకర్, వేముల భాస్కర్, తోట సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## అవార్డులు భాధ్యతలను పెంచుతాయి

### స్త్రీ హస్తినా మహిళా మండలి కి అవార్డు

### డా ఎర్రం పూర్ణశాంతి గుప్తా



**బాలాపూర్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** అవార్డులు తమకు మరింత భాద్యతలను పెంచుతుందని డా ఎర్రం పూర్ణశాంతి గుప్తా అన్నారు. మంగళవారం వరల్డ్ డిజెబుల్ డే సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం, జవాబ్ టీవీ సంయుక్త ఆద్వర్యంలో నిర్వహించిన డిజెబుల్స్ కు అందిస్తున్న సేవలను గుర్తించి అందజేస్తున్న అవార్డు ను శ్రీ సాయి శాంతి సహాయ సేవా సమితి, స్త్రీ హస్తిన మహిళా మండలి వ్యవస్థాపక అధ్యక్షురాలు డా ఎర్రమ్ పూర్ణ శాంతి గుప్తా కు తెలంగాణ ఐటీ చీఫ్ సెక్రటరీ జయేష్ రంజన్ అందజేశారు. ఈ సందర్భంగా డా ఎఱ్ఱం మాట్లాడుతూ తమ సంస్థలు అందిస్తున్న సేవలను గుర్తించి ఎంపికచేసిన శ్రీనివాస్, లోహిత్ లకు ధన్యవాదాలు తెలియజేశారు. తమ సంస్థలకు అందజేస్తున్న దాతలకు కృతజ్ఞతలు తెలుపుతూ వారితోనే ఈ అచీవ్మెంట్ సాధ్యమైందని అన్నారు.

# గాలి కాలుష్య నియంత్రణ దినోత్సవ ర్యాలీ

### హాజరైన మేడ్చల్ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ రఘునాథ స్వామి




**మల్కాజిగిరి, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** తెలంగాణ ఆరోగ్య కుటుంబ సంక్షేమ కమిషనర్, మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జాతీయ గాలి కాలుష్య నియంత్రణ దినోత్సవం నిర్వహించారు. మంగళ వారం వినాయక్ నగర్ అర్బన్ హెల్త్ సెంటర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెడ్చల్ మల్కాజిగిరి జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ టి.రఘునాథస్వామి, డాక్టర్ మలేశ్వరి ముఖ్య అతిధులుగా పాల్గొన్నారు. కాలుష్య నియంత్రణపై అవగాహన కల్పించే విధంగా కాలనీలో ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ రఘునాథస్వామి మాట్లాడుతూ కాలుష్యాన్ని తగ్గించడం సమాజంలో అందరి భాగస్వామ్యం అత్యంత ముఖ్యమని తెలియజేశారు. శుభ్రమైన శక్తి వనరుల ప్రోత్సాహం, మరింత చెట్లు నాటడం, వాహన కాలుష్యాన్ని తగ్గించడం వంటి కీలక చర్యలను అమలు చేయాల్సిన అవసరాన్ని వివరించారు. భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించేందుకు ప్రజలందరు స్థిరమైన జీవనశైలిని అవలంబించాలని ఆయన పిలుపునిచ్చారు. డాక్టర్ మలేశ్వరి మాట్లాడుతూ ఈ ర్యాలీ ఉద్దేశం ప్రజల్లో కాలుష్యం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలు పర్యావరణంపై దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించడమే లక్ష్యమని తెలిపారు. అలాగే, ప్రజలతో మమేకమై స్థిరమైన జీవనశైలిని ప్రోత్సహించేందుకు కృషి చేయాలని అన్నారు. జాతీయ గాలి కాలుష్య నియంత్రణ దినోత్సవం ప్రజల ఆరోగ్య సంరక్షణ మరియు పర్యావరణ పరిరక్షణలో సమష్టి కృషిని ప్రోత్సహించే చాటుగా నిలవాలనే తెలిపారు. కార్యక్రమంలోడాక్టర్ శోభా రాణి, సత్యవతి, డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ గీతా ప్రసాద్, జిల్లా ప్రోగ్రామ్ అధికారి, డాక్టర్ సరస్వతి, డాక్టర్ పద్మావతి, డాక్టర్ కౌశిక్, డాక్టర్ విజయ నిర్మల, వెంకట్ నరేష్, అసిస్టెంట్ జిల్లా ప్రోగ్రామ్ అధికారి హాజరైనారు.



## వర్షంలోనే శ్రీకాళహస్తిలో అమ్మవారి దర్శనం

**వర్షపు నీటి లీకేజీల నివారణకు మరమ్మతులు చేపట్టిన దాత**

**శ్రీకాళహస్తి, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తీశ్వరాలయం వర్షాలకు లీకేజీ అవుతోంది. పెంగల్ తుపాను కారణంగా ఐదు రోజులు పాటు ఓ మోస్తరు వర్షాలు కురిశాయి. శ్రీకాళహస్తి ప్రాంతంలోని నీటి వనరులు నిండాయి. వర్షాల కారణంగా శ్రీకాళహస్తీశ్వరాలయం ఉరుస్తున్నది. గతంలో చేసిన నివారణ చర్యలు విజయవంతం కాలేదు. ప్రస్తుతం ఒక దాత సహజ పద్ధతుల్లో లీకేజీ నివారణ చర్యలు స్వయంగా చేపట్టారు. ఇటుకలు, సున్నం, మూలికలతో కలిపిన మిశ్రమం తర్వాత పైన టైల్స్ పరిచే కార్యక్రమం కూడా కొనసాగుతోంది.స్వామి అమ్మవార్ల సన్నిధిలో లీకేజీలు ఎక్కువగా ఉంటున్నాయి. భక్తులు వర్షం నీటిలో స్వామి అమ్మవార్లను దర్శించు కుంటున్నారు. ఆలయ ఆవరణలోని ఆలయాలు కూడా ఉరుస్తున్నాయి. ప్రధాన ఆలయం పనులు 30శాతం పూర్తి కావాల్సి ఉంది. ఫిబ్రవరి నాటికి పనులు పూర్తి చేస్తామని దాత ఆలయ అధికారులకు తెలిపారు. అయితే డిసెంబర్ నాటికి పనులు పూర్తయ్యే విధంగా అధికారులు ప్రయత్నిస్తున్నారు. సోమవారం వరకు వర్షాలు పడుతుండడంతో పనులు జరగలేదు.మంగళవారం తిరిగి పనులు ప్రారంభమయ్యాయి.

## టాక్స్ ప్రాక్టీషనర్స్ ఇంటర్నేషనల్ స్టడీ టూర్

**ముగిసిన భూటాన్ పర్యటన**

**అసోసియేషన్ అధ్యక్షుడు నర్సింగరావు**



**హైదరాబాద్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** నవంబర్ 28 నుండి డిసెంబర్3 వరకు ఇంటర్నేషనల్ స్టడీ టూర్ మొదటి సారి భూటాన్‌లో నిర్వహించినట్లు తెలంగాణా టాక్స్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు కే.నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టూర్‌లో ఎన్నో కొత్త విషయాలు నేర్చుకున్నట్లు తెలిపారు.జ్ఞానం పెంపొందించుకునేందుకు ఎలాంటి టూర్‌లు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు.ఈ మేరకు మంగళవారం టూర్ ముగించుకొని హైదరాబాద్ చేరుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర కోశాధికారి కే.హుస్సేన్ వల్లి, ఉపాధ్యక్షులు కేవీ రమణ మూర్తి, బీ.దుర్గాప్రసాద్, సంయుక్త కార్యదర్శి జీ.నాగరాజు, సీనియర్ సభ్యులు తదితరులు కుటుంబ సమేతంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినట్లు తెలిపారు.

## తూప్రాన్‌లో సెమీ క్రిస్మస్ వేడుకలు




**తూప్రాన్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** మెదక్ సీఎస్ఐ డైయోసిస్ తూప్రాన్ పాస్టోరేట్ లోని ఇమామ్ పూర్ గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. అనంతరం సిఎస్ఐ సికింద్రాబాద్ సౌజన్యంతో అద్భుత రీతిలో వేడుకలను జరిపారు. యేసు క్రీస్తు ఆట పాటలతో కళా నృత్యాలతో అద్భుతంగా చిన్నారులు అలరించారు. ఇందులో భాగంగా ప్రముఖ్యంగా లోక రక్షకుడు యేసు మానవ పాపాల నిమిత్తం పుట్టియున్నాడనీ ఈయన ద్వారా పాప విముక్తి కలుగుతుందని సికింద్రాబాద్ పాస్టర్, ప్రెస్ బీటర్ ఇన్చార్జి యం. విల్సన్ వివరించారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ ఫాస్టర్స్ బృందం, ఫాస్టరేట్ ఆఫీసర్లు, కళాకారులు, పి. వసంతకుమార్, ఇవంజలిస్ట్ ఆనందయ్య, స్థానిక కమిటీ మెంబెర్స్, విశ్వాసులు, పాల్గొని విజయవంతం చేశారు.

# రారండోయ్.. మా సార్లకు... లంచాలు ఇచ్చుకోండి



జిహెచ్ఎంసిలో ప్రైవేట్ అధికారుల ఏజెంట్‌గా పనిచేస్తున్న వంశీ

- అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వ్యక్తులకు ఆహ్వానాలు
- జిహెచ్ఎంసిలో లంచాల కోసం ప్రైవేటు వ్యక్తులను నియమించుకున్న అధికారులు
- జిహెచ్ఎంసి ఉద్యోగులమంటూ చలామణి
- జోరుగా కొనసాగుతున్న సెటిల్మెంట్ల దందా

**అంబర్‌పేట, డిసెంబర్3(నిఘా న్యూస్):** జిహెచ్ఎంసి అంబర్ పేట సర్కిల్-16 టౌన్ ప్లానింగ్ విభాగంలో ప్రైవేట్ వ్యక్తుల హవా జోరుగా కొనసాగుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. డిప్యూటీ మున్సిపల్ కమిషనర్, సెక్షన్ ఆఫీసర్ లా కనుసన్నల్లో ప్రైవేట్ వ్యక్తులు పనిచేస్తున్నట్లు విమర్శలున్నాయి. ప్రస్తుతం ఈ సర్కిల్ పరిధిలోని టౌన్ ప్లానింగ్ లో ఎసిపి సుమిత్ర తో పాటు సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య,చైన్ మెన్‌లు సదానంద్, నాగరాజులతో ఔట్ సోర్సింగ్ ఉద్యోగులైన ముగ్గురు న్యాక్ ఇంజనీర్లు విధులు నిర్వహిస్తున్నారు. అయితే జిహెచ్ఎంసి నిబంధన ప్రకారం టౌన్ ప్లానింగ్ సిబ్బంది సర్కిల్ పరిధిలో చేపడుతున్న నిర్మాణాలపై ఎప్పటికప్పుడు నిఘా పెట్టాల్సి ఉంది. ఎక్కడైనా అనుమతి లేకుండా నిర్మాణాలు చేపడితే సిబ్బంది వాటిని గుర్తించి డిసి, ఏసిపిల దృష్టికి తీసుకు రావాల్సి ఉంటుంది. ఈ క్రమంలోనే అధికారులు సదరు భవన యజమానికి నోటీసులు జారీ చేసి, అనంతరం చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. అయితే ఈ సర్కిల్ పరిధిలో టౌన్ ప్లానింగ్ సిబ్బంది చేయాల్సిన పనులను ప్రైవేట్ వ్యక్తులు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. వంశీ, రాకేష్ రెడ్డి లను అధికారులు ప్రైవేట్ గా నియమించుకొని నిబంధనలకు విరుద్ధంగా వారికి పనులు పురమాయిస్తునట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో అధికారులు ఆశీస్సులతో సదరు ప్రైవేట్ వ్యక్తులు ఏరియాలో హవా కొనసాగిస్తూ అంతా తామై చక్రం తిప్పుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. సర్కిల్ పరిధిలో చైన్ మెన్‌లు చేయాల్సిన పనులను ప్రైవేట్ వ్యక్తులు చేస్తున్నట్లు తెలిసింది. సదరు ప్రైవేట్ వ్యక్తులు కొత్తగా నిర్మిస్తున్న భవనాల వద్దకు వెళ్లి తాము జిహెచ్ఎంసి ఉద్యోగులమని చెప్పుకుంటూ మీ నిర్మాణంలో డివియేషన్స్ ఉన్నాయని వెంటనే వచ్చి డీసిని, సెక్షన్ ఆఫీసర్‌లను కలవాలని భవన యజమానులకు సూచిస్తున్నట్లు తెలిసింది. ఈ క్రమంలో చైన్ మెన్లు ఇవ్వాల్సిన నోటీసులను సైతం ప్రైవేట్ వ్యక్తులే ఇస్తూ అబిడ్స్‌లోని ఆఫీసుకు వచ్చి మాట్లాడుకోమని సలహా ఇస్తున్నట్లు తెలిసింది.

ఈ క్రమంలోనే అక్రమ నిర్మాణదారులకు అధికారులకు మధ్య ప్రైవేట్ వ్యక్తులు వారధిగా పనిచేస్తూ సెటిల్మెంట్లు చేస్తున్నట్లు గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రధానంగా టౌన్ ప్లానింగ్‌లో నిబంధనలకు విరుద్ధంగా పనిచేస్తున్న వంశీ పై పలు ఆరోపణలు వస్తున్నాయి. ముషీరాబాద్ సర్కిల్‌కు చెందిన ఓ మున్సి



అంబర్ పేట మున్సిపల్ సర్కిల్ కార్యాలయం

బంధువైన వంశీని సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్య తన అసిస్టెంట్‌గా పెట్టుకొని టౌన్ ప్లానింగ్ సిబ్బంది చేయాల్సిన పనిని అతనితో చేయిస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. సెక్షన్ ఆఫీసర్ ఆశీస్సులతో వంశీ ఏరియాలో టౌన్ ప్లానింగ్ ఉద్యోగిగా చలామణి అవుతూ హవా కొనసాగిస్తున్నట్లు తెలిసింది.

## ఒకే రోడ్డుకు అనేకసార్లు నిధుల కేటాయింపు

**• బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశం • బీజేపీ ఫ్లోర్ లీడర్ తోట శ్రీధర్ రెడ్డి**

**బాలాపూర్, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్, కమీషనర్‌లు కౌన్సిల్‌కు విరుద్ధంగా, ప్రజలకు జవాబుదారీగా కాకుండా వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని బీజేపీ కార్పొరేటర్లు మండిపడ్డారు. సోమవారం జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో జరిగిన తీర్మానాలపై గుర్రంగూడలో కార్పొరేటర్ గడ్డం లక్ష్మారెడ్డి కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2023 లో శివాజీ చౌక్ నుండి గణేష్ చౌక్ వరకు 15 లక్షల నిధులతో రోడ్డు నిర్మించారని, అదే రహదారినీ హెచ్ ఎం డీ ఏ నిధులు కోటీ ఇరవై ఐదు లక్షలతో నిర్మించారని, అదే రోడ్డుకు మొన్న జరిగిన కౌన్సిల్ సమావేశంలో మళ్ళీ నిధులు కేటాయించడంలో ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. సోమవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో ప్రవేశపెట్టిన 52కోట్ల బడ్జెట్ వాస్తవానికి విరుద్ధంగా ఉందని, కార్పొరేషన్ వార్షిక బడ్జెట్ మొత్తం 82 కోట్లైతే గత రెండు సమావేశాల్లోనే 100కోట్లు బడ్జెట్ కు తీర్మానం చేశారని, గత తీర్మాన్నాలల్లో ఇప్పటివరకు ఎన్ని పనులు పూర్తి చేశారని, ఎన్నింటికీ బిల్లులు చెల్లించారనీ, ఇంకా ఎన్ని పనులు అసంపూర్తిగా ఉన్నాయని ప్రశ్నించగా సమాదానం చెప్పకుండా మేయర్, కమీషనర్ లు దాటవేత ధోరణి అవలంభించారని అన్నారు. గతంలో తీర్మానించిన పనులు పూర్తి కాకుండానే, తాజా ఎజెండాలోని



టెండర్ లేకుండానే చేయిస్తున్న పనులకు కౌన్సిల్ ఆమోదం ఎందుకని ప్రశ్నించారు. కొన్ని డివిజన్లలో నిధుల కేటాయింపు విషయంలో, సదరు పనులు పూర్తి చేసే క్రమంలో మేయర్ ఆదేశాలతో కక్ష్యపూరితంగా అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ టెండర్ ప్రక్రియను ఆలస్యం చేస్తున్నారని ఆరోపించారు. కార్పొరేషన్ పరిధిలోని వివిధ డివిజన్లలో జరుగుతున్న ఓపెన్ స్థలాలు, పార్కుల ఆక్రమణలను సంభందిత అధికారులకు ఎన్ని సార్లు ఫిర్యాదు చేసినా కట్టడి చేయలేకపోతున్నారని, కార్పొరేషన్ నుండి కనీస స్పందన లేకపోవడం విచారకరం అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దడిగే శంకర్, గడ్డం లక్ష్మారెడ్డి, కార్పొరేషన్ బీజేపీ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకట్ రెడ్డి, నాయకులు , శ్రీకాంత్ గౌడ్, గౌర శ్రీనివాస్, వీరకర్ణా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన వితంతు మహిళపై దాడి

**అట్రాసిటీ కేసు నమోదు చేయాలని**

**తహశీల్దార్ కార్యాలయం ముందు నిరసన**

**హిరమండలం డిసెంబరు 3(నిఘా న్యూస్):** శుభలాయి ఆర్‌అండ్‌ఆర్ కాలనీలో తన భర్త పేరిట జారీ చేసిన ఇంటి పట్టా స్థలం కబ్జా చేయుటకు పూనుకొని, గిరిజన వితంతు మహిళ కిట్టాలపాడు కరువమ్మకు కులం పేరుతో తిట్టి, దాడి చేసి హత్యాయత్నం చేయుటకు పాల్పడిన వ్యక్తులపై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి న్యాయం చేయాలని కోరుతూ గిరిజన సంఘం, భారత కమ్యూనిస్టు పార్టీలు డిమాండ్ చేశాయి. హిరమండలం మండల తహశీల్దార్ కార్యాలయం ముందు మంగళవారం నిరసన కార్యక్రమం చేసారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు బలగ శ్రీరామ్మూర్తి,గిరిజన సంఘం నాయకులు దేవుడల వెంకటరమణ, ఏ.ఐ.టి.యు.సి.జిల్లా ప్రధాన కార్యదర్శి అనపాన.షణ్ముఖ రావు మాట్లాడుతూ మూడు దశాబ్దాలు పైగా గిరిజన వితంతు మహిళ కిట్టాలపాడు కరువమ్మ ఆధీనంలో ఉన్న ఇంటి పట్టా స్థలం ఆక్రమించి అమ్ముకొనుటకు పెత్తందారులు కుట్ర పన్నారని అన్నారు.గిరిజన వితంతు మహిళకు కులం పేరుతో దూషించి,దాడి చేసి,హత్యాయత్నం చేసిన వ్యక్తులపై అట్రాసిటీ కేసు నమోదు చేసి న్యాయం చేయాలని డిమాండ్



చేశారు.గిరిజనులు కోరాడ రెవెన్యూ గ్రూపులో సాగు చేస్తున్న భూములకు పట్టాలు ఇవ్వాలని కోరారు. గిరిజన మహిళకు న్యాయం చేయాలని, లేకుంటే న్యాయం జరిగే వరకూ పోరాటం చేస్తామని చెప్పారు. దాడి చేసిన వ్యక్తులపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, సాగు భూములకు పట్టాలు ఇవ్వాలని నినాదాలు చేసారు. అనంతరం హిరమండలం పోలీసులకు పిర్యాదు చేసారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నేత ఎన్.కృష్ణ, మేకల తులసీ రావు, కవిటి.ఆదినారాయణ,లోకొండ కేశవ, జన్నీ సింహాచలం, డీ.చిన్నారావు, దేవుడల అప్పారావు, ఎదురింటి.బుద్దేశ్వర రావు,కవిటి నర్సింహులు, కే.అప్పయ్య, డీ.పోలయ్య, డీ.లక్ష్మీనారాయణ, ఆర్టీఐ ఉద్యమ నేత కర్రి అమ్మారావు, కొసింటి.శారద, కే.లక్ష్మీ,భాగ్యం తదితరులు పాల్గొన్నారు.

## బియ్యపు రెడ్డి భూ క బ్జాలపై విచారణ జరిపించండి

**రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్‌ను కలిసిన జనసేన ఇంచార్జ్**



**శ్రీకాళహస్తి, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోట, జిల్లా ఇంఛార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపు మేరకు వెలగపూడి సచివాలయం ఛాంబర్ లో కలిసిన శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా నియోజకవర్గంలోని రాజకీయ పరిస్థితులు, గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూధన్ రెడ్డి చేసిన భూ కబ్జాలపై సిట్టింగ్ జడ్జి విచారణ జరపాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం రాష్ట్ర పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ను సచివాలయం ఛాంబర్‌లో కలిసి పవిత్ర పుణ్య క్షేత్రం, దక్షణ కాశీగా పేరొందిన శ్రీకాళహస్తిలో పర్యాటక రంగాన్ని అభివృద్ధి చేయాలని పలు అభివృద్ధి అంశాల పై చర్చించి వినతి పత్రం అందజేశారు.

## అకాల వర్షంతో... కొనుగోలు కేంద్రాలలో తడిసిన ధాన్యం





**పెబ్బేరు, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** పెబ్బేరు మండల వ్యాప్తంగా మంగళవారం కురిసిన వర్షంతో రైతులు ఐకేపీ కొనుగోలు కేంద్రాల్లో తూకానికి తీసుకువచ్చిన ధాన్యం తడిసిపోయింది. ఆరబోసిన ధాన్యం తేమశాతం వచ్చి మరో నాలుగు ఐదు రోజుల్లో తూకానికి వెళదాం అనుకున్న తరుణంలో కురిసిన వర్షానికి ధాన్యం తడిసిపోయి రైతులను ఆవేదనకు గురిచేసింది.పెబ్బేరు పట్టణంలో ఉదయం ఎండగా ఉండి మధ్యాహ్నం ఒక్కసారిగా వర్షం కురిసింది. దీంతో అమ్మకానికి తీసుకువచ్చిన ధాన్యం తడిసిపోయింది.పెబ్బేరు మండలంలోని కొనుగోలు కేంద్రంలోని ఆయా గ్రామాలలో వరి ధాన్యం వర్షానికి పూర్తిగా తడిసిపోయింది.ధాన్యాన్ని తడవకుండా కవర్లు కప్పడానికి రైతులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.ఐకేపీ వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో సరిపడా టార్పాలిన్లు లేక రైతులు కిరాయికి తీసుకువచ్చి ధాన్యాన్ని కాపాడుకుంటున్నారు. పూర్తిగా ఆరిన ధాన్యం తడవడంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. తడిసిన ధాన్యాన్ని తేమ శాతానికి ముడి పెట్టకుండా కొనుగోలు చేయాలని రైతులు కోరారు.

## గంజాయి స్మగ్లింగ్ ముఠా అరెస్ట్

**169 కిలోల గంజాయి స్వాధీనం**

**విశాఖపట్నం, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** ఏపీలోని అనకాపల్లి జిల్లాలో గంజాయి స్మగ్లింగ్ చేస్తున్న ముఠాను మంగళవారం పోలీసులు అరెస్ట్ చేశారు. పాడేరు నుంచి వైజాగ్ గాజువాక లోని ఆటోనగర్‌కు 169కిలోల గంజాయిని కారులో తరలిస్తుండగా సబ్బవరం రోడ్లో పోలీసులు పట్టుకున్నారు. గంజాయి తరలిస్తున్న ముగ్గురు స్మగ్లర్లను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. కారుతో పాటు గంజాయిని సీజ్ చేశారు.



# చేతి కల్లుతో... చితిని పేరుస్తున్న మాఫియా

- సంగారెడ్డి జిల్లాలో జోరుగా కల్తీకల్లు అమ్మకాలు
- కల్తీ కల్లులో డైజోఫాం, అల్ఫోజోలాం మత్తు పదార్థాలతో తయారీ
- ప్రజల ప్రాణాలతో నిత్యం చెలగాటం
- సంగారెడ్డి జిల్లాలో రెచ్చిపోతున్న కల్తీ కల్లు మాఫియా

**సంగారెడ్డి, డిసెంబర్ 3 (నిఘా న్యూస్):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మత్తు పదార్థాల కొనుగోలు దారులపై ఉక్కు పాదం మోపుతామని పలుసార్లు ప్రకటించారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి మాటలకు నూకలు చెల్లినట్టు వ్యవహరిస్తున్న కల్తీ కళ్ళు మాఫియా. ఏక్కడ అవినీతి అక్రమాలను తావు లేకుండా మత్తు పదార్థాలని అమ్మే వారిపై కఠిన చర్యలు చేపడుతామని స్వయంగా ముఖ్యమంత్రి అనేక సందర్భాల్లో పేర్కొన్నారు. జిల్లాల్లో ఎక్కడ పడితే అక్కడ కల్తీ డ్రగ్ మాఫీయా రెచ్చి పోతుంది.

సంగారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు తయారీ విచ్చల విడిగా చేసి సామాన్యుల నడ్డి విరుస్తున్న జిల్లా ఎక్సైజ్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు అధికంగా ఉన్నాయి. జిల్లాలో కల్తీ కల్లు ఏరులై పారుతోంది. నేటికీ తయారీ దారులపై చర్యలు చేపట్టడం లేదనే విమర్శలు ఉన్నాయి. జిల్లా ఎక్సయిజ్ శాఖ అధికారులు పూర్తిగా విఫలం అయ్యారనే ఆరోపణలు అధికంగా ఉన్నాయి. నిరుపేదలు రెక్కడితేనె డొక్కాడని రోజు వారీ కార్మికులు అధికంగా కళ్ళు సేవిస్తారు. కల్తీ కళ్ళు త్రాగి పలు కుటుంబాలను విచ్చిన్నం చేస్తున్నాయి. మధ్యతరహా కుటుంబాలు తమ ఇల్లును, ఒళ్ళు గుల్ల చేసుకుంటు న్నారు.కల్లు తయారీదారులు మాత్రం కోట్లకు పడగలెత్తు తున్నారు.

కల్తి కల్లులో డైజో ఫామ్, ఆల్ఫోజోలం వంటి మత్తు పదార్థాలు కలిపి సొమ్ము చేసుకుంటున్నారు. కల్తీ కల్లును తయారు చేసి ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. కల్తీ కల్లుపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదులు చేసినా పట్టించుకోవడం లేదని జనం మండిపడుతు న్నారు. దీంతో కల్లు తయారీదారులు రెచ్చిపోయి మరీ కల్తీ కల్లును తయారు చేస్తున్నారు. సంగారెడ్డి జిల్లాలో కల్తీ కల్లు యధేచ్ఛగా తయారు కావడానికి ఎక్సైజ్ అధికారులే కారణమని ఆరోపణలు ఉన్నాయి.

జిల్లాల్లో రోజూ కొన్ని లక్షల లీటర్ల కల్తీ కల్లు తయారై జనం మధ్యకు వెళ్తోంది. మత్తు పదార్థాలను కలిపిన కళ్ళు త్రాగి జనం ఆసుపత్రుల పాలవుతున్నారు. జిల్లాలో 40 వరకు కల్లు డిపోలు ఉన్నాయి. ఈ 40 డిపోల నుంచి నిత్యం లక్షల సీసాల్లో కల్తీ కల్లు జనం మధ్యకు వెళ్తోంది. ఏదైనా ప్రమాదం జరిగితే తప్ప మిగతా టైమ్ లో అధికారులు స్పందించడం లేదన్న విమర్శలు అధికంగా ఉన్నాయి. సంగారెడ్డి జిల్లాలో పెద్దగా తాటి, ఈత చెట్లు లేవు. కానీ, ఇంత కల్లు ఎక్కడి నుంచి వస్తోందన్నది సందేహించాల్సిందే. పెద్ద పెద్ద డబ్బాల్లో కల్తీ కల్లును తయారు చేసి జనంలోకి వదులుతున్నారు. ఈ కల్తీ కల్లు తాగి ప్రాణాల మీదకు తెచ్చుకుంటు



న్నారు. కొన్ని సందర్భాల్లో ప్రాణాలే పోతున్నాయి. అసలు ఎన్ని ఈత చెట్లు ఉన్నాయి, ఎన్ని తాటి చెట్లు ఉన్నాయి.

ఎంత దిగుబడి వస్తుంది, ఈ కల్లు అంతా ఎక్కడ తయారవుతుంది, అనే కోణంలో విచారించాలని స్థానికులు కోరారు. 40డిపోలలో కల్తీ కల్లు తయారు చేస్తున్నా ఎందుకు ఎక్సయిజ్ అధికారులు తినీఖీలు చేయడం లేదనే ప్రశ్నలు కోకొల్లలుగా ఉన్నాయి. అధికారుల లాలూచీ తనం వల్లే పట్టించుకోవడం లేదని జనాలు ప్రశ్నిస్తున్నారు. ఈ కల్తీ కల్లు తాగి అనారోగ్యం బారిన పడుతున్నారు. మతిస్థిమితం లేక ఆసుపత్రుల పాలైన సందర్భాలు కూడా ఉన్నాయి. ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు రంగంలోకి దిగి కల్తీ కల్లు తయారీని కట్టడి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని పేర్కొ న్నారు.

Printed Published by Ch.Srinivas, Printed at M/s Apsara Printing Works, H.No. G9 Ground Floor, Maruti Complex, Nagole Cross Road, Hyderabad, Telangana India - 500068.
Editor : Ch.Srinivas RNI Reg.No.APTEL/2010/35098. Phone: +91 90142 77465 email: nighareporters@gmail.com